తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
04 జూన్ 2026
పేజీలు : 8
Follow :

# సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వందిపై చేయి

- ○ పట్టణంలో 80% శాతం ఉచిత విద్యుత్ అందించిన ఘనత తమదే
- ○- 33 జిల్లాలలోనే పెద్దపల్లి ప్రభుత్వ ఆస్పత్రి అగ్రగామి
- ○ జూన్ 2 నుండి సహజ మరణాలకు ఐదు లక్షల బీమా సౌకర్యం
- ○ రైతులు పంట మార్పిడి వైపు మొగ్గుచూపాలి
- ○ పట్టణం లో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక
- ○ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు

**సుల్తానాబాద్,జూన్ 04(జనంసాక్షి) :**
సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అగ్రభాగాన నిలిపారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని 2, 3, 4, 5 వ వార్డు ల ప్రజలతో పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న గత పాలకులు నియోజకవర్గం అభివృద్ధి లో పూర్తిగా వైఫల్యం చెందారని గత పాలకులు అభివృద్ధిని పట్టించుకున్న పాపాన పోలేదని దాని పర్యవసానమే ప్రజలు, రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలో 217 ఇందిరమ్మ ఇండ్లను అందించిన ఘనత తమదేనని 80% ఉచిత విద్యుత్ను అందిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో లేని విధంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోనే పెద్దపల్లి జిల్లాలో ప్రజలకు అరుదైన చికిత్సలను అందిస్తూ ఆరు అవార్డులను అందుకుందని తెలిపారు. భారతదేశంలో ఎక్కడ లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహోన్నతమైన నిర్ణయం తీసుకొని జూన్ 2 నుండి 59 సంవత్సరాల లోపు వారు ఎవరైనా సహజ మరణం చెందితే 5 లక్షల రూపాయలు ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నారని ఇది దేశంలో ఎక్కడా లేదని తెలిపారు.గతంలో 2001నుండి 2003 వరకు వర్షాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని ప్రస్తుతం ఎల్నీనో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తగ్గే అవకాశం



ఉన్నందున రైతులు పంట మార్పిడి చేపట్టి, తక్కువ కాల వ్యవధిలో పండే పంటలను సాగు చేయాలని సూచించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో అధిక పంటలు దిగుబడి అయ్యాయని రైతులు పండించిన ధాన్యాన్ని గింజ కటింగ్ లేకుండా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైస్ మిల్లర్లు, సొసైటీ సీఈఓ లతో సమన్వయం చేసి వడ్ల తరలింపును వేగవంతం చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి కావడంతో రూ.16 కోట్ల వ్యయంతో ఎలిగేడు మండలం రెకల్ దేవ్ పల్లి లో గోదాం నిర్మాణానికి శంకుస్థాపన చేశామని అలాగే ఓదెల, పోత్కపల్లి, కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో మరో 20 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాంల నిర్మాణం చేపడతామని వెల్లడించారు. సుల్తానాబాద్ పెద్దపల్లి లలలో సైతం నిర్మాణం చేపడతామని అన్నారు. రాబోయే రెండేళ్లలో నియోజక వర్గంలో మొత్తం 1.70 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యంతో గోదాంలు నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. కోల్డ్ స్టోరేజ్లను సైతం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.రైతులు పామాయిల్ **మిగతా 4లో**

## స్వచ్ఛ నగరంగా రామగుండం తీర్చిదిద్దుతా..

**○ నగరపాలక సంస్థ ప్రజలు సహకరించాలి ○ రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఠాగూర్**

**గోదావరిఖని, జనంసాక్షి :**
స్వచ్ఛనగరంగా రామగుండంను తీర్చిదిద్దడానికి నగర పాలక సంస్థ తో ప్రజలు సహకరించాలని స్థానిక శాసన సభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. వార్డు సందర్శన లో భాగంగా గురువారం 57 వ డివిజన్ ఎన్ టి ఆర్ నగర్ , భవానీ నగర్ తదితర ప్రాంతాల్లో మేయర్ మహంకాళి స్వామి , డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా చేపట్టిన పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక ప్రక్క నగర పాలక సంస్థ శుభ్రం చేస్తుంటే మరో ప్రక్క రోడ్లు , కాలువల్లో చెత్త పడవేయడం సరికాదని అన్నారు. ఎవరి ఇంటి ముందు వారు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పెద్ద నగరాల్లో మాదిరిగా కాలనీ సొసైటి లను ఏర్పాటు చేసుకొని పరిశుభ్రతా భాధ్యత తీసుకోవాలని అన్నారు. భవానీ నగర్ లో కొత్తగా నిర్మించిన కల్వర్ట్ ను మరింత వెడల్పు చేయాలని ఆదేశించారు . అలాగే మురుగు నీటి కాలువకు పక్కా డ్రెయిన్ నిర్మించడానికి ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలని అన్నారు. అడ్డగునీట పల్లి రోడ్డు వెడల్పు పనులు మరింత వేగంగా పూర్తి చేయాలని అన్నారు. కాలువపై వెలసిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని అన్నారు. నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ ఎమ్ ఎల్ ఎ ఆదేశాల మేరకు నగరాన్ని స్వచ్ఛనీగా రూపొందించడానికి రోజూ ఉదయం 5 గంటల నుండే వీధుల్లో తిరుగుతున్నామని అన్నారు.



ఇందిరా నగర్ , సప్తగిరి కాలనీ , వెజిటబుల్ మార్కెట్ ఏరియా లోతట్టు ప్రాంతాలు వరద ముంపు కు గురి కాకుండా పక్కా డ్రెయిన్ లు నిర్మించడం జరిగిందని అన్నారు. వర్షా కాలంలో ఏ ఇంట్లోకి వరద రాకుండా చర్యలు చేపట్టామని అన్నారు. ఎం ఎల్ ఎ చొరవతో వెయ్యి కోట్ల తో అభివృద్ధి పనులు చేపట్టి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్న క్రమంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని అన్నారు. స్థానిక కార్పొరేటర్ , డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య మాట్లాడుతూ గతంలో చిన్న వర్షానికే ఎన్ టి ఆర్ నగర్ లో ఇండ్లలోకి నీళ్ళు వచ్చేవని అన్నారు. గత రెండేళ్ల కాలంలో ఎన్ టి ఆర్ నగర్ లో ఎం ఎల్ ఎ ఎం ఎస్ రాజ్ ఠాకూర్ చొరవతో చేపట్టిన అనేక అభివృద్ధి పనులతో వరద ప్రభావం తగ్గిందని అన్నారు. . మిగిలిన అభివృద్ధి పనులు కూడా త్వరలో పూర్తి చేయించడానికి హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముస్తఫా , చిదురాల నాగరాజు , గట్ల రమేష్ , ధూళి కట్ట సతీష్ నగర పాలక సంస్థ ఎ ఇ మనోజ్ , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , మెప్మా సి ఓ శమంత , ఆర్ పి లు పాల్గొన్నారు.

## నాణ్యతకు తిలోదకాలు.. సర్కారు సొమ్ము దుర్వినియోగం

**మహిళా మండలి నిర్మాణంలో నిబంధనలు బేఖాతరు**

**ఎడపల్లి, జూన్ 4 ( జనంసాక్షి ) :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సాధికారత కోసం కోట్లాది రూపాయలతో గ్రామాలలో మహిళలకు సకల సౌకర్యాలు కల్పించడంలో భాగంగా మండలంలోని ప్రతి గ్రామానికి మంజూరైన మహిళా మండలి భవన నిర్మాణంలో కాంట్రాక్టర్లు చేతివాటం ప్రదర్శిస్తూ సర్కారు సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు ఎడపల్లి మండలంలో జోరుగా వినిపిస్తున్నాయి. ఎడపల్లి మండలంలోని గ్రామాలలో 11 గ్రామాలకు మహిళా సంఘం భవన నిర్మాణం చేపట్టేందుకు 20 లక్షల చొప్పున నిధులు మంజూరు అయినాయి. ఈ మేరకు మండలంలోని 10 గ్రామాలలో మహిళా సంఘం భవన నిర్మాణ పనులు ప్రారంభమైనవి. ఇటీవల మండలంలోని కుర్నాపల్లి గ్రామానికి మహిళా సంఘం భవనం మంజూరు అయింది. అయితే మండలంలోని ఎం ఎస్ సి ఫారం గ్రామంలో చేపడుతున్న మహిళా మండలి భవన నిర్మాణ పనులలో తక్కువ స్టీలు రాడ్లను వేసి పనులను చేపట్టినట్లు ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. భవన నిర్మాణం కు 20 లక్షల రూపాయలు మంజూరు అయినప్పటికీ సదరు కాంట్రాక్టర్ కక్కుర్తితో భవన నిర్మాణంలో నాణ్యతను పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ పనులను నాణ్యతతో పకడ్బందీగా చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆ విషయాన్ని కాంట్రాక్టర్లు పెడచెవిన పెట్టారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. మహిళా మండలి భవనం పూర్తయితే గ్రామంలోని మహిళలు తమ సమస్యల పరిష్కారంతో పాటు డ్వాక్రా సమావేశాలను నిర్వహించేందుకు ఎంతో అనువుగా ఉంటుంది. అలాంటి భవనాలను నాసిరకంగా నిర్మిస్తే భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని మహిళా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



ఇప్పటికైనా మండలంలో నిర్మిస్తున్న మహిళా మండలి భవన నిర్మాణాలు ప్రభుత్వ సూచించిన నాణ్యత ప్రమాణాలను పాటించి నిర్మించే విధంగా పంచాయతీరాజ్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని మండలంలోని డ్వాక్రా మహిళలు కోరుతున్నారు.

**స్టీలు తక్కువగా వాడిన మాట వాస్తవమే : పీఆర్ ఏఈ జాబెర్**

ఈ విషయమై ఎడపల్లి మండల పంచాయతీరాజ్ శాఖ ఏఈ జాబెర్ ను జనంసాక్షి వివరణ కోరగా, మండలంలోని ఎమ్మెస్సీ ఫారం గ్రామంలో నిర్మిస్తున్న మహిళా మండలి భవన నిర్మాణంలో స్టీలు రాడ్లను తక్కువగా వేసిన విషయం వాస్తవమేనని ఆయన స్పష్టం చేశారు. అయితే ఈ విషయాన్ని గ్రహించి వెంటనే ప్రభుత్వం సూచించిన విధంగా తిరిగి స్టీలు రాడ్లను వేయించి నిర్మాణం చేపట్టడం జరిగిందని పిఆర్ ఏఈ వివరించారు. మండలంలోని అన్ని మహిళా మండలి భవన నిర్మాణాలపై ప్రత్యేక దృష్టిసారించి నాణ్యతతో పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటానని వీఆర్ ఏఈ జాబెర్ అన్నారు.

## జూనియర్ జడ్జి మానసకు ఐఎంఎ వైద్యుల సన్మానం



**హుజురాబాద్, జూన్ 3 (జనం సాక్షి ) :**జూనియర్ సివిల్ జడ్జి బత్తుల మానస ను బుధవారం సీనియర్ ప్రజాప్రతినిధి తక్కలపల్లి రాజేశ్వర్ రావు, ఐఎంఎ వైద్యులు హుజురాబాద్ లోనీ ఆమె నివాసంలో జడ్జి మానసను మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధి తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు, ఐఎంఎ వైద్యులు డా. రామ లింగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండిటెంట డా;నారాయణరెడ్డిలుమాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ స్ఫూర్తి తో మహిళలు ముందుకు పోవాలని అన్నారు. డా అంబేద్కర్ భారత రాజ్యాంగం లో మహిళలకు అనేక అంశాలలో చట్ట బద్ధత కల్పించారని అన్నారు. చట్టసభలలో, ఉద్యోగ అవకాశాలలో రాజ్యాంగం లో పొందు పరిచిన అంశాలను వినియోగించుకొని మహిళ లోకం ముందుకు సాగుతుందని అభిప్రాయ పడ్డారు. ఇందుకు జడ్జి గా ఎంపికైన మానస ను ఉదాహరణ గా చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా మానసను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సూపరిండిటెంట్ డా,నారాయణ రెడ్డి, వైద్యులు రామలింగారెడ్డి, డా,నాగలింగం, తోగరువిద్యాసాగర్, పిల్లల వైద్యనిపుణులు భాస్కర్, డా,ప్రదీప్ రావు లతో పాటు దంపతులు మనోజ్- ఉమాదేవి ,మురికి అనిత -గౌరీశంకర్ ,తూము వెంకట రెడ్డి ముక్కెర కనకయ్య, రావుల దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి





గంభీరావుపేట జూన్ 3 (జనం సాక్షి); గంభీరావుపేట మండల కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పర్యావరణ వారోత్సవం సందర్భంగా పర్యావరణ చట్టాలపై అవగాహన, వన్యప్రాణి సంరక్షణ, అడవుల యొక్క ప్రాముఖ్యత వంటి అంశాలపై అవగాహన కార్యక్రమం ఫారెస్ట్ అధికారులు నిర్వహించి, గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ మల్లుగారి. పద్మ గౌడ్ మొక్కలు అటవీశాఖ సిబ్బంది మొక్కలు నాటినారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల అటవీ క్షేత్ర అధికారి జి.నాగేశ్వరరావు వేములవాడ అటవీ క్షేత్ర అధికారి ఖలీలుద్దీన్ , రెండు రేంజ్లా అటవీ శాఖ సిబ్బంది, ఎఫ్ ఆర్ వో రమేష్.

## ఐకెపి ఏపీఎంగా బాధ్యతలు స్వీకరించిన మందల రజిత

### ఏడు నెలల పాటు దీర్ఘకాలిక సెలవులో..

**చిగురుమామిడిజూన్ 03 (జనంసాక్షి):** ఏడు నెలల పాటు దీర్ఘకాలిక సెలవులో యూఎస్ కు వెళ్లిన చిగురుమామిడి ఐకెపి ఏపీఎం మందల రజిత బుధవారం తిరిగి బాధ్యతలు చేపట్టారు.ఐకెపి కార్యాలయంకు వచ్చిన ఏపీఎం రజితకు మహిళా సంఘాల సభ్యులు,సీసీలు ఘన స్వాగతం పలికారు.గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలు,గ్రామ సమాఖ్యలు పటిష్టంగా పనిచేసేలా కృషి చేస్తానని వారు చెప్పారు. మహిళా సంఘాల సభ్యులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఏపీఎం కోరారు. చిగురుమామిడి ఏపిఎంగా గన్నేరువరం మండల ఏపీఎం శ్రీనివాస్ ఇన్చార్జిగా ఏడు నెలలపాటు ఇక్కడ



నిర్వర్తించారు.ఏడు నెలలపాటు ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను విజయవంతంగా పూర్తి చేశారు.

### అనధికారికంగా ఏర్పాటు చేసిన లే-అవుట్ల పై

## ప్రత్యేక చర్యలు చేపట్టిన కమిషనర్ శ్రీనివాస్ గౌడ్

**మెట్టుపల్లి జగిత్యాల జిల్లా జనం సాక్షి :-** మెట్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో గౌరవ మున్సిపల్ కమిషనర్ శ్రీ డి. శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు ఈ రోజు టౌన్ ప్లానింగ్ సిబ్బంది అనధికారికంగా ఏర్పాటు చేసిన లే-అవుట్లపై ప్రత్యేక చర్యలు చేపట్టారు. బచ్పన్ ప్లే స్కూల్ వెనుక ప్రాంతంతో పాటు 6వ మరియు 7వ వార్డుల పరిధిలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన లే-అవుట్లలోని హద్దురాళ్లు, ఖనీలు మరియు ఇతర గుర్తింపులను జేసీబీ సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీ డి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలో సంబంధిత అధికారుల అనుమతి లేకుండా ఎటువంటి లే-అవుట్లు లేదా ప్లాట్ల విభజనలు చేపట్టరాదని ప్రజలకు సూచించారు. అనుమతి లేని లే-అవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన పక్షంలో మున్సిపాలిటీ నుండి నిర్మాణ అనుమతులు మంజూరు చేయబడవని, అలాగే ఎటువంటి మౌలిక సదుపాయాలు కూడా కల్పించబడవని స్పష్టం చేశారు. కావున పట్టణ



ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేసే ముందు సంబంధిత లే-అవుట్‌కు మున్సిపాలిటీ అనుమతి ఉందో లేదో నిర్ధారించుకుని, మున్సిపాలిటీ ద్వారా అనుమతి పొందిన లే-అవుట్లలో మాత్రమే ప్లాట్లు కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ డి. శ్రీనివాస్ గౌడ్ , టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి..

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**గోదావరిఖని, జనంసాక్షి :** పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 57వ డివిజన్‌లో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీల్లో తిరుగుతూ స్థానిక ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... రామగుండం ప్రాంత సమగ్ర అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రోడ్లపై చెత్త వేయకుండా, డ్రైనేజీల్లో వ్యర్థాలను పడవేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలతో రామగుండం ప్రాంతాన్ని ఉత్తర తెలంగాణలోనే ఆదర్శవంతమైన, అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి



చేస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, మెరుగైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ 72వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ

**కరీంనగర్ టౌన్, జూన్ 4: ( జనం సాక్షి)** భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ) 72వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ సీనియర్ నాయకురాలు, మాజీ ఎంపీటీసీ గూడెం లక్ష్మీ జెండాను ఎగురవేసి మాట్లాడారు. మహిళల హక్కుల పరిరక్షణ, అభ్యున్నతి, సమస్యల పరిష్కారమే భారత జాతీయ మహిళా సమాఖ్య ప్రధాన ధ్యేయమని ఆమె పేర్కొన్నారు. రాజ్యాంగంలో మహిళలకు కల్పించిన హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించడం, అన్యాయాలు, అత్యాచారాలను అరికట్టేందుకు మహిళల్లో చైతన్యం నింపడమే సమాఖ్య లక్ష్యమన్నారు. గత 72 ఏళ్లుగా మహిళల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించిందని, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ సాధన కోసం కూడా నిరంతరం ఉద్యమించిందని తెలిపారు.జిల్లా అధ్యక్షురాలు బీర్ల పద్మ, ప్రధాన కార్యదర్శి కొట్టె అంజలి మాట్లాడుతూ మహిళలను సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ముందుకు తీసుకురావడంలో ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ




కీలక పాత్ర పోషించిందన్నారు. మహిళలపై వేధింపులు, వరకట్న హింస, అత్యాచారాల వంటి ఘటనల్లో బాధితుల పక్షాన నిలబడి పోరాడుతున్న మహిళా సంఘంగా ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ గుర్తింపు పొందిందని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి సావిత్రి, కోశాధికారి రాగుల మల్లిక, జిల్లా కార్యవర్గ సభ్యులు సంధ్య, రజిత, మున్నీ, సరోజన, పద్మ, భాగ్య, శోభ, లక్ష్మీ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**అంతర్గాం, జనంసాక్షి :** కొత్తపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతాన్ని గురువారం సందర్శించిన రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఉపాధి కూలీలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూలీలతో మమేకమై వారి పని పరిస్థితులు, అవసరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించడంతో పాటు వారి ఆర్థిక స్థితిని మెరుగుపర్చేందుకు దోహదపడుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రస్తుతం తీవ్ర ఎండల నేపథ్యంలో ఉపాధి కూలీలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తగినంత నీరు తాగుతూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎండ దెబ్బ తగలకుండా ఉండేందుకు కూలీలకు టోపీలు, గ్లూకోవిటా పంపిణీ చేసి వారి సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మక్కన్ సింగ్ సేవ సమితి చైర్మన్ మనాలి ఠాకూర్ మరియు సర్పంచ్ లు, వార్డ్ మెంబర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

## జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము



**ఉమ్మడి మేడిపల్లి,జూన్ 4 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని వారి సేవల ద్వారానే ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా అందుతుందని జిల్లా విద్యాధికారి రాము అన్నారు. భీమారం మండల్ లోని రంగాపూర్ లో ఈనెల మూడు నుండి 18 వరకు జరుగుచున్న జయశంకర్ బడిబాట ర్యాలీలో పాల్గొని అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ ప్రజలతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యతో పాటు సంస్కారం నేర్పబడుతుందని,ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తో పాటు ఈ విద్యా సంవత్సరం ఉదయం అల్పాహారం అందించడం జరుగుతుందని అదేవిధంగా 9 రకాల వస్తువులతో కూడిన కిట్లు కూడా అందించబడతాయని జిల్లా ఈ సంవత్సరం కొత్తగా 26 ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభిస్తున్నామని ఈ సంవత్సరం బాసర ట్రిబుల్ ఐటీ లో 126 మంది విద్యార్థులకు సీట్లు సాధించడం జరిగిందని నేడు సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న వారందరూ ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారేనని అందుకని గ్రామ ప్రజలు అందరు సహకరించి విద్యార్థులందరిని ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు బహుముఖ ప్రజ్ఞాశాలుగా తీర్చిదిద్దబడతారని, పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్చి ప్రభుత్వ పాఠశాలను బలోపితం చేయాలని జిల్లా విద్యాధికారి మాట్లాడారు. అనంతరం బాసర ట్రిబుల్ ఐటీ లో సీట్ సాధించిన విద్యార్థికి గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థుల ను సన్మానించారు అనంతరం విద్యార్థులకు పి అర్ టి యు టి ఎస్ సంఘం సహకారంతో విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియలను అందజేశారు. అనంతరం ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల తో మాట్లాడారు. జిల్లా విద్యాధికారి ని గ్రామ ప్రజలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మకిలి కావేరి కుమార్, మండల విద్యాధికారి మధుసూదన్ రెడ్డి, పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి, ఉప సర్పంచ్ బోయిని పెల్లి రాంమోహన్ రావు, మేడిపల్లి మండల విద్యాధికారి లక్ష్మి నరసయ్య, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వెంకట్ రమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వప్న, సిఆర్పి బర్ల నారాయణ, ఉపాధ్యాయులు వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అనుమతి లేని విద్యాసంస్థలపై పోరాటం కొనసాగుతుంది




**కరీంనగర్ టౌన్, జూన్ 4 ( జనం సాక్షి)** కరీంనగర్‌లో అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలు, అకాడమీలపై పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఏఐఎఫ్ బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఆయనను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టులతో తమ ఉద్యమాన్ని అణచలేరని పేర్కొన్న శేఖర్, అనుమతులు లేని విద్యాసంస్థలకు ప్రభుత్వం పరోక్షంగా ప్రోత్సాహం ఇస్తోందా అని ప్రశ్నించారు. కరీంనగర్‌లో నిర్వహించనున్న రెజోనెన్స్ అకాడమీ ప్రచార కార్యక్రమానికి మాజీ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ హాజరు కావడం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు.నిబంధనలకు విరుద్ధంగా అకాడమీల పేరుతో పగటిపూట విద్యాసంస్థలు నిర్వహిస్తున్నారని ఆరోపించిన ఆయన, చట్టవిరుద్ధంగా నడుస్తున్న సంస్థలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# జాతీయ రహదారిపై బీజేపీ సర్కారు మోసపూరిత ప్రకటనలు: సుంకే రవిశంకర్

**కరీంనగర్ టౌన్, జూన్ 4 ( జనం సాక్షి)** 2016లోనే మంజూరైన జాతీయ రహదారి పనులను ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొత్తగా ఆమోదించినట్లుగా ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తోందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ తీవ్రంగా విమర్శించారు. కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, ఎన్‌హెచ్-563 జాతీయ రహదారి మంజూరు వెనుక అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ కృషి ఎంతో ఉందని గుర్తుచేశారు.ఈ జాతీయ రహదారి ప్రాజెక్టుకు 2016లోనే కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, అదే సమయంలో టెండర్ ప్రక్రియ కూడా పూర్తయిందని తెలిపారు. అనంతరం భూసేకరణ, భూ యజమానులకు పరిహారం చెల్లింపు వంటి కీలక ప్రక్రియలు పూర్తయ్యాయని చెప్పారు. కరీంనగర్-వరంగల్ మధ్య జాతీయ రహదారి విస్తరణ పనులు ఇప్పటికే 60 శాతం వరకు పూర్తయ్యాయని వెల్లడించారు.ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పటికే మంజూరై అమల్లో ఉన్న పనులను తామే కొత్తగా తెచ్చినట్లుగా బీజేపీ నేతలు ప్రచారం చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని రవిశంకర్ ఆరోపించారు. ముఖ్యంగా కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పదేపదే ఈ ప్రాజెక్టును తానే తీసుకొచ్చినట్లుగా ప్రచారం చేసుకోవడం వాస్తవాలకు విరుద్ధమని అన్నారు. తట్టెడు మట్టి కూడా తీయకుండా పనులు ప్రారంభించామని చెప్పడం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమని ఆయన మండిపడ్డారు. ఇప్పటికే పురోగతిలో ఉన్న ప్రాజెక్టులను తమ ఘనతగా చెప్పుకోవడం రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్న ప్రచారమేనని విమర్శించారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, వాస్తవాలను దాచిపెట్టి అసత్య ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నాలను గుర్తిస్తున్నారని పేర్కొన్నారు.అభివృద్ధి పనులను రాజకీయ రంగు పులమడం సరికాదని, ప్రజలకు నిజాలు తెలియజేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని రవిశంకర్ అన్నారు. అభివృద్ధి పేరుతో మోసపూరిత ప్రకటనలు చేయడం మానుకోవాలని, ఇప్పటికే ప్రారంభమైన ప్రాజెక్టులను అడ్డుకునే రాజకీయాలు చేయకుండా ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాలని ఆయన బీజేపీ నాయకులకు సూచించారు. నియోజకవర్గ ప్రజలు ఈ అంశాలపై స్పష్టమైన అవగాహనతో ఉన్నారని, వాస్తవాలను వక్రీకరించే ప్రయత్నాలు చివరకు ప్రజల ముందే బహిర్గతమవుతాయని హెచ్చరించారు.

# కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ




**సైదాపూర్ జూన్ 4 (జనం సాక్షి)** మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను ఏఎంసీ చైర్మన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొంత సుధాకర్ తాసిల్దార్ గుర్రం శ్రీనివాస్ గౌడ్ 42 కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు మొత్తం రూపాయలు 42,04,872 గల చెక్కులను పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు ఆడబిడ్డల వివాహాల కోసం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల కింద ఒక్కొక్కరికి 1,00,116 రూపాయలను ప్రభుత్వం ఆడబిడ్డలకు ఆర్థిక సహాయంగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షులు కొత్త తిరుపరెడ్డి ఆర్ ఐ వినోద్ మరియు వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

# ఉప్లూర్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ



**కమ్మర్ పల్లి జూన్ 04(జనంసాక్షి)** మండలంలోని ఉప్లూర్ గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్ అధ్యక్షతన గ్రామసభ గురువారం రోజున నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శైలేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమం వైపు,రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారు.రానున్నది వర్షాకాలం కావున ప్రజలందరు తగు జాగ్రత్తలు తీసుకొని సురక్షితంగా ఉండాలని,పారిశుద్ధ్య మరియు మౌలిక సౌకర్యాలు కల్పించాలడంలో,సిజినల్ వ్యాధులు సంక్రమించకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు,గ్రామ పంచాయతీ సిబ్బంది అందుబాటులో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఈ సమావేశంలో గ్రామాభివృద్ధి కావాల్సిన అంశాలను,ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల అభిప్రాయాలను, మరియు గ్రామ ప్రజల సూచనలను అభిప్రాయలను తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తక్కురి శేఖర్, ఎంపీఓ మెరుగు సదశివ, ఆర్ ఐ ప్రదీప్ ,కమ్మర్ పల్లి ప్రభుత్వ హాస్పిటల్ వైద్యాధికారులు పవన్,లైన్ మెన్ శ్రీకాంత్ జిపిఓ సుమన్,గ్రామ పంచాయతీ కార్యదర్శి సౌందర్య,వార్డ్ సభ్యులు అజయ్, సంతోష్,రాకేష్,సురేష్,అనిల్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నరేష్,సల్మాన్,సదుల్ల, ఆవారి సతీష్, శేకర్,అంగన్వాడీ టీచర్లు,విఓఏలు ఆశలు,ఓబీలు తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహణ



**సిరికొండ, జూన్ 2 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిరికొండ మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో సోమవారం జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మండల తహసీల్దార్ రవీందర్ రావు తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పోలీస్ శాఖ తరఫున ఎస్సై రామకృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) మనోహర్ రెడ్డి, ఐకేపీ కార్యాలయంలో సువర్ణ, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ అరవింద్, అటవీ శాఖ కార్యాలయంలో నర్సింగరావు జాతీయ పతాకాలను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అధికారులు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుండటం గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ను ఎదుర్కొనే దమ్ములేక నాపై ఆరోపణలు

- అధికారం లేదనే అసహనంతో బిగాల మాట్లాడుతున్నారు
- కమిషన్...కరప్షన్.. కలెక్షన్ కు అలవాటు పడ్డాడు

**అభివృద్ధి పై చర్చకు సిద్ధం**

- మాజీ ఎమ్మెల్యే బిగాలపై అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఫైర్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 04 జనంసాక్షి :** ఇందూరు: అవినీతి, అభివృద్ధిపై కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే దమ్ము లేక మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ తనపై ఆరోపణలు చేస్తున్నారని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో అర్బన్ నియోజకవర్గ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చిన తర్వాత మాజీ ఎమ్మెల్యే బిగాల నగరానికి ఎప్పుడో ఒకసారి వస్తున్నారన్నారు. అధికారం కోల్పోయిన తర్వాత అసహనంతో అవగాహన లేకుండా తనపై ఆరోపణలు చేస్తున్నాడని విమర్శించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లోను 60 స్థానాల్లో ఒకటే సీటును గెలుపొంది, కనీసం ఆ ఒక్క సీటును కూడా కాపాడుకోలేని అసమర్థత నాయకుడు అని ఆరోపించారు. తాను గెలిచిన తర్వాత గతంలో ఉన్న పెండింగ్ పనులపై అధికారులు మంత్రుల దృష్టికి తీసుకెళ్లి వాటిని అభివృద్ధి పరచడానికి కృషి చేస్తున్నానన్నారు. ఇది జీర్ణించుకోలేని బిగాల అనవసర ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. బిగాల పదేళ్లు అధికారంలో ఉన్నా ..అర్బన్ నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఇప్పించలేదని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ప్రశాంత్ రెడ్డి ఉన్నాడని, ఆయనకు రాజీనామా చేయమని ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. అలాగే ప్రతిష్టాత్మకంగా నిర్మించిన టీ హబ్ లో ఒక్క ప్రముఖ కంపెనీ కూడా తీసుకు రాలేదని మరి కేటీఆర్ ని రాజీనామా చేయమని నిలదీశావా అని ప్రశ్నించారు. కేవలం ఆర్థికంగా అభివృద్ధి చెందడానికే పని చేశావే తప్ప..నిజామాబాద్ అభివృద్ధికి కాదని ఎద్దేవా చేశారు. కమిషన్ కరప్షన్ కలెక్షన్ కు అలవాటు పడి పదేళ్లు పాలించాడని విమర్శించారు. ఇటీవల తాను మంత్రులపై ఒత్తిడి తేవడంతో నగరంలో 396 ఇల్లు కేటాయించారన్నారు. అలాగే మరో వారంలో నగర అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ను కలుస్తున్నట్లు తెలిపారు.ఇటీవల నగరంలోని మినీ ట్యాంకుబండ్ పై బిగాల గణేష్ గుప్తా అవగాహన లేకుండా ఆరోపణలు చేస్తున్నాడని చెప్పారు. ట్యాంక్ బండ్ కాంట్రాక్టర్ సమయం ముగియడంతో తాళాలు వేసి వెళ్లారన్నారు. కొత్త కాంట్రాక్టర్ నియమంచాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం, కార్పొరేషన్ పై ఉందన్నారు. అదే మినీ ట్యాంక్ బండ్ పై ఏర్పాటుచేసిన చెట్లలో అవినీతికి పాల్పడ్డ చరిత్ర బిగాలది అన్నారు. నాలుగున్నర వేల ఒక్కో చెట్టును 45 వేలుగా చూయించి దోచుకున్నారన్నారు. అలాగే కార్పొరేషన్ లో ఒక్క మనిషి విధులు నిర్వహించుకున్నా.. 330 మంది పనిచేస్తున్నట్లు రికార్డుల్లో చూయించి నెలకు 50 లక్షలు దోచుకున్నారన్నారు.

**చర్చకు సిద్ధం..**

ఏ శాఖలో అయినా తాను ఒక్కరూపాయి అవినీతి చేసినట్లు నిరూపిస్తే బహిరంగ చర్చకు సిద్ధమని ఎమ్మెల్యే సవాల్ విసిరారు. నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో గల గణపతి ఆలయం ముందుకు తాను వస్తానని చెప్పారు. తన హయాంలో ఒక్క గుంట భూమి కొనుగోలు చేయలేదని, బిగాల మాత్రం ఒక్క గుంట కూడా విడిచిపెట్టలేదన్నారు. అలాగే ఆర్యవైశ్యులు అంటే దానధర్మాలకు ప్రతిక అని, కానీ బిగాల మాత్రం ఇందుకు విరుద్ధంగా ఉన్నాడన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి బిజెపి ఫ్లోర్ లీడర్ ప్రమోద్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ జ్యోతి, కార్పొరేటర్లు చింతకాయల రాజేందర్, మఠం పవన్, బంటు ప్రీతి ప్రవీణ్, బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్, కల్పే అర్చనా చిరంజీవి, మమత శివ, సీనియర్ నాయకులు న్యాలం రాజు, పుట్ట వీరేందర్, బీజేవైఎం రాష్ట్ర కో కార్యదర్శి విజయ్, ఇల్లెందుల ప్రభాకర్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ధర్యాపూర్ లో కేతి బచావ్ అభియాన్ కార్యక్రమం..

**ముత్తారం జూన్ 04(జనంసాక్షి)** ముత్తారం మండలంలోని దర్యాపూరు గ్రామంలో కేతి బచావ్ అభియాన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు..ఈ సందర్భంగా కె వి కె రామగిరి శాస్త్రవేత్త నవ్య మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం పంటలు వేసి నెలలో రసాయనక ఎరువులు,పురుగు మందుల వాడకాన్ని తగ్గించడం తోపాటు పిచుకరి చేసే పురుగు మందుల వాడకంతో కలిగే అనర్థాలను రైతులకు వివరించారు.వ్యవసాయ చేసే భూములలో భూసార పరీక్షల ఆధారంగా మోతాదు మేరకే ఎరువులు వినియోగించి నేల యొక్క సహజత్వం కోల్పోకుండా కాపాడుకోవాలని అన్నారు.అదేవిధంగా పురుగుమందు అవశేషాలు లేని దిగుబడిన సాధన, సాగులో సాంకేతిక వినియోగం తోపాటు నకిలీ ఎరువులు పురుగు మందులకు అడ్డుకట్ట వంటి అంశాలను రైతులకు వివరించారు. రాబోయే వర్షాకాలంలో ఎల్నినో తుఫాను ఎఫెక్ట్ వలన రైతులందరూ కూడా ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు.నీటి వసతి ఉన్న రైతులు వరిలో స్వల్పకాలిక రకాలకు మొగ్గు చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనూష, స్థానిక సర్పంచ్ రాపెల్లి రాజయ్య,వ్యవసాయ విస్తరణ అధికారి శశిధర్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వంది పై చేయి

సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం 50% సబ్సిడీ అందిస్తోందని తెలిపారు. పామాయిల్ పంటకు భవిష్యత్తులో దేశవ్యాప్తంగా భారీ డిమాండ్ ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే పామ్ ఆయిల్ పండించడంలో అగ్రభాగాన నిలిచిందని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ పూర్తిగా నీటి నిల్వలతో నిండుందని ఐదు రోజులు ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపామని పేర్కొన్నారు. కూనారంలో హుసేనియా వాగులో నీరు పారుతుందని అన్నారు. మానేరు వాగులో సైతం నీరు పాయగా ప్రవహిస్తుందని పేర్కొన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి ఆరు అవార్డులు రావడం జిల్లాకు గర్వకారణమని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వాటిని వినియోగించుకోవాలని కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులు వరి సాగును తగ్గించి మిర్చి, కందులు, పెసర్లు వంటి వాణిజ్య పంటల సాగు పెంచాలని సూచించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల భూమిలోని సూక్ష్మజీవులు నశించి భూసారం దెబ్బతింటుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ వరికొయ్యలను కాల్చరాదని హెచ్చరించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులను వినియోగించాలని సూచించారు.ట్రాన్స్కో ఏ ఈ కిషోర్ మాట్లాడుతూ, వర్షాకాలంలో తడిసిన విద్యుత్ స్తంభాలు, తీగలను తాకరాదని సూచించారు. రైతులు పొలాల్లో ప్లాస్టిక్ స్టార్టర్ బాక్సులను వినియోగించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు అవసరమైన విద్యుత్ సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని, ఎవరికి డబ్బులు చెల్లించవద్దని వివరించారు. విద్యుత్ సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో 1912 టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.బస్తీ దవాఖాన వైద్యురాలు డాక్టర్ సింధూజ మాట్లాడుతూ, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రెండు రోజులకుపైగా జ్వరం, దగ్గు, జలుబు వంటి లక్షణాలు ఉంటే తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఉద్యానవన శాఖ శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ మాట్లాడుతూ రైతులు మట్టి పరీక్షలు చేయించుకుని, శాస్త్రవేత్తల సూచనల మేరకు ఎరువుల వినియోగం చేపట్టాలని సూచించారు. వరికొయ్యలను కాల్చడం వల్ల భూసారం తగ్గి దిగుబడులు దెబ్బతింటాయని తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రజలకు మున్సిపల్ పరిధిలో ఏ సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు పాలకవర్గంతో సమీక్షిస్తూ పరిష్కార దిశగా పనిచేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, తాసిల్దార్ బషీరొద్దిన్, కమిషనర్ టి. రమేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, డి ఏ ఓ శ్రీనివాస్, ఏఓ పైడితల్లి,మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ వార్డుల ప్రజలు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# రక్తదాతలు కాదు ప్రాణదాతలు

**టి ఎన్ జి ఓ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం**

**ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డితో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే భూపతి రెడ్డి**

**ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపు**

**రక్తదాతలను అభినందించిన ముఖ్య అతిథులు**



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 04: జనంసాక్షి** తెలంగాణరాష్ట్రఅవతరణ దినోత్సవం సందర్భంగా.. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా టీఎన్జీవోస్ నిజామాబాద్ జిల్లా పక్షాన ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ అధ్యక్షతన ఐ డి ఓ సి కార్యాలయ మీటింగ్ హాల్ నందు, నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రభుత్వ ముఖ్య సలహాదారులు, పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. రేకులపల్లి భూపతి రెడ్డితో కలిసి రిబ్బన్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.అనంతరం ఇట్టి బృహత్తర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన టిఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులను అభినందించి, ఎప్పటికప్పుడు ఉద్యోగుల సమస్యలపై స్పందిస్తూనే... సమాజ సేవలో మేము సైతం అంటూ... తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగిన నాటినుండి ప్రతి సంవత్సరం టీఎన్జీవో ఆధ్వర్యంలో రక్తదానం శిబిరాలను ఏర్పాటు చేసి ప్రభుత్వానికి మరియు స్వచ్ఛంద సంస్థలకు ముఖ్యంగా జిల్లాలో గల తలసేమియా బాధితుల సేవార్థం ఇట్టి రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని, కొనియాడుతూ...ఇట్టి రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచిన ప్రతి ఒక్కరిని అభినందించి, హృదయపూర్వక ధన్యవాదములు తెలిపి,అత్యవసర సమయాల్లో ఒక ప్రాణాన్ని కాపాడడానికి రక్తం ఆవశ్యకతను ముఖ్య అతిథులు వివరించారు.ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేసి దాతలు రక్తదాతలు మాత్రమే కాదని ప్రాణదాతలు అని అభివర్ణించారు.ఉద్యోగుల సమస్యలపై చేపడుతున్న పోరాటాలను అభినందించారు. ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో ప్రజలకు చేరవేయడంలో ఉద్యోగుల పాత్ర కీలకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, రాష్ట్ర గీతా పారిశ్రామిక కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, నిజామాబాద్ జిల్లా వైద్యాధికారిని డాక్టర్ రాజశ్రీ, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా సహాధ్యక్షులు పెద్దోళ్ల నాగరాజు, జిల్లా కోశాధికారి నిరంజన్ గౌడ్, ఉపాధ్యక్షులు సంజీవయ్య, సునీత, జాఫర్ హుస్సేన్, మాణిక్యం, వివిధ యూనిట్ శాఖల అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, శ్రీనివాస్ ,శశికాంత్ రెడ్డి, విశాల్, ప్రవీణ్ రాజ్, సాయి కృష్ణ ,సృజన్ కుమార్, సాయికుమార్, కార్తీక్, నగేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు పద్మ, ప్రకాష్, గీతారెడ్డి ,శ్రీవేణి, సునీల్, స్వామి ,రాజేశ్వర్, ఉద్యోగులు హాజరై రక్తదాన శిబిరంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రత్యేక గ్రామసభల ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం

## కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి, జూన్ 04 (జనంసాక్షి)**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 532 గ్రామపంచాయతీలలో విడతల వారీగా ప్రత్యేక గ్రామసభలను నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు జూన్ 4,6,8,10 తేదీలలో గ్రామసభలు నిర్వహించేందుకు మండల స్థాయి అధికారులను పర్యవేక్షణ అధికారులుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా గురువారం జిల్లాలోని 136 గ్రామ పంచాయతీలలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా దోమకొండ మండలంలోని గొట్టుముక్కుల గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ హాజరై గ్రామస్థులతో సమావేశమయ్యారు. గ్రామ సర్పంచ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, ఇతర జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. మురికి కాలువలను శుభ్రపరచడం, పిచ్చి మొక్కలను తొలగించడం, తాగునీటి వనరులు, వాటర్ ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచడం, వీధి



దీపాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామాల్లో పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని నివారించవచ్చని తెలిపారు. ఘన వ్యర్థాల నిర్వహణ రూల్స్?2026ను గ్రామ పంచాయతీలు తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. తడి, పొడి, శానిటరీ , ప్రత్యేక వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి నిర్వహించాలని సూచించారు. గ్రీన్ బుట్టలో తడి వ్యర్థాలు, బ్లూ బుట్టలో పొడి వ్యర్థాలు, రెడ్ బుట్టలో శానిటరీ వ్యర్థాలు, నల్ల రంగు బుట్టలో ప్రత్యేక వ్యర్థాలను వేరు చేసి గ్రామపంచాయతీకి అందించాలని ప్రజలకు సూచించారు. గ్రామసభలో తాగునీటి నిర్వహణ, వర్షపు నీటి సంరక్షణ, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, విపత్తు నిర్వహణ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం, పంటల మార్పిడి, బడిబాట కార్యక్రమం, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ తదితర అంశాలపై ఆయా శాఖల



అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపునకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు పంటల మార్పిడిని అలవాటు చేసుకొని ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులను గ్రామసభల ద్వారా గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాభివృద్ధి, ప్రజా భాగస్వామ్యం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలతో ప్రత్యేక గ్రామసభలను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ గ్రామ సభలో ఎఫ్ డీ వో, డీపీవో, హార్టికల్చర్, డీఎల్పీవో, సర్పంచ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు. గ్రామసభ జయ జయ హే తెలంగాణ గీతం తో ప్రారంభించారు.



## బడి బాట

**మల్లాపూర్, జూన్04(జనంసాక్షి)**
ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని మల్లాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వ హించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులుతో కలిసి బడిబాట కరపత్రములు ఆవిష్కరించారు. ఊరిలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరి చక్కగా చదవాలని గ్రామంలోని దేవాదాయ అభివృద్ధి కమిటీ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు,ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలల విద్యాభివృద్ధికి సహకరించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి గూరుడు శ్రీనివాస్,బిల్ కలెక్టర్ జగన్,ఏ.ఎన్.ఎం అంజలి,ఆశా కార్యకర్తలు ముద్దం సరిత,రమ,లావణ్య,ఆడెపు జయ,జ్ఞానేశ్వరి,గ్రామస్తులు,సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభ



**మల్లాపూర్ జూన్04 (జనంసాక్షి)**
ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగం గా మల్లాపూర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎల్నినో వలన రైతులు పంట మార్పిడి చేసుకోవాలని, సబ్సిడీ ప్రోత్సాహకాలు రైతులు వినియోగించుకోవాలని అన్నారు. ఉద్యాన శాఖ అధికారి (హాయ్ .ఓ )శ్రీనివాస్ మాట్లాడుతూ సుగంధ ద్రవ్య పంటలైనటువంటి పసుపు అల్లం సాగు చేయాలని నూనె పంటలు ఆయిల్ ఫామ్ సాగు చేసుకోవాలని అన్నారు. సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి గ్రామంలో కోతులు, పందులు,కుక్కల బెడద తగ్గించాలని కోరారు. హార్టికల్చర్ శాఖ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించారు. ఉప సర్పంచ్ సోమ రెడ్డి,తహసీల్దార్ రామ్ చందర్,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,మనోహర్ రెడ్డి,విద్యుత్ ఏ.ఈ వినీత్ రెడ్డి,పోలీస్ సిబ్బంది,జీ.పీ.ఓ జల,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్ల సోమయ్య,అన్మాండ్ సోమేశ్,వార్డు సభ్యులు కొంపెల్లి రాకేష్,అంగన్వాడీ టీచర్ లు,ఆశా కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన రవాణా శాఖ అధికారులు

**కామారెడ్డి ప్రతినిధి, జూన్ 04 (జనంసాక్షి)**
జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి సంతోష్ కుమార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణగురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.





# ప్రజల ముంగిటకే ప్రజా పాలన

## వార్డు సభల్లో పాల్గొన్న మహిళలు..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జులై 4 (జనంసాక్షి)**
వేములవాడలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభలలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గురువారము మున్సిపల్ పరిధిలోని14, 15, 25 వార్డుల్లో పట్టణ ప్రగతి సభలో పాల్గొన్న చైర్మన్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ముంగిటకే పాలనను అందించాలనే సత్సంకల్పంతో ఈ ప్రగతి ప్రణాళికను రూపొందించిందన్నారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో పట్టణంలో సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాలు ప్రబలకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వార్డు ప్రజలకు సుదీర్ఘమైన అవగాహన కల్పించారు. దోమల నివారణకు, అంటువ్యాధులు వ్యాపించకుండా ఉండటానికి ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లతో పాటు ఇంటి పరిసర ప్రాంతాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వ నీరు లేకుండా చూసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు ఇందిరమ్మ చీరలను ఇదే కార్యక్రమంలో పంపిణీ చేయడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు. ఇంతకుముందు కేవలం మహిళా సంఘంలో ఉన్నటువంటి మహిళలకు మాత్రమే చీరలను పంపిణీ చేశారని కానీ ప్రస్తుతం దానిని సవరించి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇండ్ల నుంచి వచ్చే చెత్తను ఇష్టానుసారంగా రోడ్లపై, ఖాళీ స్థలాలలో, మురికి కాలువలలో వేయవద్దని,ఇళ్లలోనే తడి చెత్తను, పొడి చెత్తను వేర్వేరుగా వర్గీకరించి, ప్రతిరోజూ ఉదయం వచ్చే మున్సిపల్ స్వచ్ఛ ఆటోలకే అందించాలన్నారు. వార్డులను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ యంత్రాంగం ఆధ్వర్యంలో త్వరలోనే ప్రత్యేక సానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ తమ గృహాల ఆవరణలో ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని, ఇంకుడు గుంతల వల్ల భూగర్భ జలాలు గణనీయంగా పెరిగి, భవిష్యత్తులో వేసవి కాలంలో కూడా నీటి కొరత రాకుండా ఉంటుందన్నారు. ఈ సమావేశాల్లో మున్సిపల్ కమిషనర్ లోకేష్, మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి, పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ రామ్మోహన్ పాల్గొని శాంతి భద్రతలు, వార్డు ప్రణాళికలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పీలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

## ఎల్బాక మాజీ ఉపసర్పంచ్ ఊట్ల దేవయ్య

**వీణవంక జూన్ 04 (జనం సాక్షి)**



వీణవంక మండలంలోని ఎల్బాక గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకంలో భాగంగా పనులు చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు మాజీ ఉపసర్పంచ్,ప్రస్తుత వార్డ్ మెంబర్ ఉట్ల దేవయ్య గురువారం రోజున ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి ఎండలో పని చేస్తున్నందుకు గ్రామంలో తనవంతుగా సుమారు 300 మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ గ్రామం మీద ఉన్న మమకారంతో ఉపాధి కూలీలకు పనుల చేసే ప్రదేశం వద్ద అన్ని సదుపాయాలు కల్పించాలని,టెంట్లు, మంచినీటి సౌకర్యంతోపాటు ఎండ వేడిమిని తట్టుకునేలా ఓఆర్ఎస్ ప్యాకెట్లు,ఇవ్వాలని, ప్రభుత్వానికి,సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్లగొని సరోజన రాజారాం గౌడ్,ఉప సర్పంచ్ కోట శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కార్యదర్శి ఐలోని,వార్డ్ సభ్యులు మాడా కిషన్ రెడ్డి,శ్రీనివాస్,బండి ఐలయ్య,రాజు,జీవిత,అఖిల అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ సదానందం, గ్రామస్తులు జాన్,లూకా,జీవరత్నం, స్టెఫిన్,సుదర్శన్,దేవదాస్,తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న బోధన్ రూరల్ ఎస్సైకి ఘన సన్మానం

**బోధన్, జూన్ 4 ( జనంసాక్షి ) :** బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డిని గురువారం సాలుర మండలం జాడి జమాల్ పూర్ గ్రామంకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఘనంగా సన్మానించారు. తమ పదవీకాలంలో మండల ప్రజలకు మెరుగైన సేవలందించి మంచి గుర్తింపు సాధించారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లవరపు సుందర్రాజు, బెల్లంకొండ రాజు, మల్లవరపు కౌటిల్య, కసిరాజు బాలరాజు, చంద్రం, మైనార్టీ నాయకుడు షేక్ మజార్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ నిధుల్లో బాగోతం - ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీలత సస్పెన్షన్!

✧దుబాయ్‌లో ఉన్నోడికి ఇక్కడ కూలి.. సొంత పనులకు ఉపాధి కూలీల వాడుకం!

✧కరీంనగర్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సంచలన నిర్ణయం










MAHATMA GANDHI NATIONAL RURAL EMPLOYMENT GUARANTEE ACT

| | | | |
|---|---|---|---|
| Job card No.: | TS-20-035-009-009/010027 | Family Id: | 010027 |
| Name of Head of Household: | SRILATHA Jakkanapalli | | |
| Category: | SC | | |
| Date of Registration: | 2/2/2006 | | |
| Address: | Kasimpet | | |
| Villages: | Kasimpet | | |
| Panchayat: | KASIMPET | | |
| Block: | GANNERVARAM | | |
| District: | Karimnagar(Telangana) | | |
| | NO | Family Id: | 010027 |

| S.No | Name of Applicant | | Age | Bank/Postoffice | Worker Phtoto |
|---|---|---|---|---|---|
| 1 | SRILATHA | Female | 22 | | Worker Photograph |
| 2 | Srimathi | Female | 21 | Telangana Grameena Bank | Worker Photograph |
| 3 | srikanth | Male | 30 | Telangana Grameena Bank | Worker Photograph |


ఫీల్డ్ అసిస్టెంట్ బాగోతం!


ఉపాధి హామీ కూలీలతో ఫీల్డ్ అసిస్టెంట్ సొంత పనులు

**గన్నేరువరం, జూన్ 03 (జనంసాక్షి):** ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు పాల్పడుతూ, నిధులను దుర్వినియోగం చేస్తున్న కరీం నగర్ జిల్లా గన్నేరువరం మండలం ఖాసింపేట గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ (క్షేత్ర సహాయకురాలు) జక్కనపల్లి శ్రీలత పై వేటు పడింది. ఆమెపై వచ్చిన అవినీతి, అక్రమాల ఆరోపణలు విచారణలో నిజమని తేలడంతో కరీంనగర్ జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారి (డిఆర్ డిఓ) ఎం. గీత ఆమెను విధుల్లోంచి తాత్కాలికంగా తొలగిస్తూ (సస్పెండ్ చేస్తూ) బుధవారం సంచలన ఉత్తర్వులు జారీ చేశారు.

**విచారణలో తేలిన నమ్మలేని నిజాలు..**

గ్రామస్థులు, కూలీలు ఇచ్చిన ఫిర్యాదుతో ఎంపీడీఓ జరిపిన పూర్తి స్థాయి విచారణలో షాకింగ్ నిజాలు బయటపడ్డాయి.

**దుబాయ్ వెళ్లినోడికి ఇక్కడ జీతం:**

వెదిరె శ్రీనివాస్ అనే వ్యక్తి దుబాయ్ దేశంలో ఉన్న సమయంలో కూడా.. అతడు ఇక్కడే ఉండి పని చేసినట్లు నకిలీ మస్టర్లు వేసి నిధులు డ్రా చేశారు.

**వెట్టిచాకిరీ.. ప్రభుత్వ సొమ్ము:**

ఉపాధి హామీ కూలీలను శ్రీలత తన సొంత వ్యవసాయ పనులకు, ఇంటి పనులకు వాడుకుంటూ.. వారికి మాత్రం ప్రభుత్వ ఉపాధి హామీ నిధుల నుంచి వేతనాలు చెల్లించి నిధులు దుర్వినియోగం చేశారు.

**నకిలీ జాబ్ కార్డులు:**

100 రోజులు నిండిన వారికి చట్టవిరుద్ధంగా వేరే జాబ్ కార్డులపై పనులు చూపించడం, అసలు పనికే రాని వారికి హాజరు వేసి ప్రభుత్వ సొమ్ము దండుకోవడం చేశారు. అంతేకాకుండా ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీలత స్వయంగా మూడు జాబ్ కార్డులు కలిగి ఉండి చట్టాన్ని ఉల్లంఘించారు.

**రికవరీ నోటీసులు.. క్రిమినల్ చర్యలకు ఆదేశం..**

నియమ నిబంధనలను తుంగలో తొక్కి, విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం వహించినందుకు గానూ శ్రీలతను సస్పెండ్ చేయడమే కాకుండా.. దుర్వినియోగం చేసిన మొత్తాన్ని ఆమె నుంచి రికవరీ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఈ ఆర్డర్ అందిన 14 రోజుల్లోగా ఎందుకు క్రిమినల్ చర్యలు తీసుకో కూడదో వివరణ ఇవ్వాలని 'షోకాజ్ నోటీసు' జారీ చేశారు. తక్షణమే ఆమె వద్ద ఉన్న సిమ్ కార్డు, రికార్డులను స్వాధీనం చేసుకోవాలని గన్నేరువరం ఎంపీడీఓను జిల్లా అధికారి ఆదేశించారు.



## సిరికొండ గౌడ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**సిరికొండ జూన్ 3(జనం సాక్షి ):**

సిరికొండ మండల కేంద్రంలోని గౌడ సంఘం భవనంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో గౌడ సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, వీడీసీ సభ్యులుగా అంగూరి రాజ గణేష్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులుగా చేపూరి రాజేందర్ గౌడ్, కోశాధికారిగా బోల్గం శివకుమార్ గౌడ్, ఉపాధ్యక్షులుగా రామస్వామి గౌడ్, కార్యదర్శిగా, పెంటయ్య గౌడ్, సలహాదారులుగా లక్ష్మీనారాయణ గౌడ్, రాజేందర్ గౌడ్, పెద్ద రాజు గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వి డి సి సభ్యులు రాజా గణేష్ గౌడ్, అధ్యక్షులు రాజేంద్ర్ గౌడ్ లు మాట్లాడుతూ గౌడ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామని, సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో గౌడ సంఘం మాజీ అధ్యక్షులు, చేపూర్ రాజా గౌడ్, రాములు గౌడ్, గౌడ, హనుమ గౌడ్, హరీష్ గౌడ్, రాకేష్ గౌడ్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆకాంక్షలు నెరవేరే దిశగా పాలన సాగాలి బీజేపీ నాయకులు



**సిరికొండ, జూన్ 2 (జనం సాక్షి):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సిరికొండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ భవనం సమీపంలో మంగళవారం జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం ప్రజల ఆకాంక్షల ఫలితమని, ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం మరియు జాతీయ ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఏర్పడి ఎన్నో సంవత్సరాలు గడిచినా ప్రజలు ఆశించిన సామాజిక న్యాయం, సమాన అవకాశాలు పూర్తిస్థాయిలో అందరికీ చేరలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో దొరల పాలన, గడిల పాలనకు పూర్తిగా ముగింపు పలికి, పేదలు, రైతులు, యువత, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పించే సామాజిక పరిపాలన స్థిరపడాలని ఆకాంక్షించారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలు వృథా కాకుండా వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నక్క రాజేశ్వర్, ధర్పల్లి బాబురావు, పోతుగంటి మధు, చౌటుపల్లి ప్రభాకర్, కనగందుల గోపి, తలకట్ల గంగారెడ్డి, బచ్చు మారుతి, మాద రాజేందర్, ప్రశాంత్, అన్నారం శ్రీనురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అడవుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా అటవీ శాఖ బైక్ ర్యాలీ**

**సిరికొండ, జూన్ 3 (జనంసాక్షి):**

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో జూన్ 1 నుండి 12వ తేదీ వరకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం సిరికొండ మండల కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు అటవీ శాఖ సిబ్బంది బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిరికొండ రేంజ్ అధికారి నర్సింగరావు మాట్లాడుతూ రాష్ట్ర సంపద, దేశ సంపద అయిన అడవులను సంరక్షించి భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి గురుతర బాధ్యత అని అన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో అడవులు కీలక పాత్ర పోషిస్తాయని, అటవీ సంపద పరిరక్షణకు ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అడవుల నరికివేతను అరికట్టి, మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పచ్చని తెలంగాణ నిర్మాణానికి తోడ్పడాలని సూచించారు. ఈ బైక్ ర్యాలీ ద్వారా అటవీ సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది పాల్గొని అడవుల పరిరక్షణపై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.



## గ్రామ పంచాయతీ తరపున ప్రాథమిక పాఠశాలకు రెండు ప్రొజెక్టర్ల పంపిణీ



**సిరికొండ, జూన్ 4 (జనం సాక్షి):** సిరికొండ మండలంలోని గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆధునిక విద్యను అందించాలనే ఉద్దేశంతో గ్రామ పంచాయతీ తరపున రెండు ప్రొజెక్టర్‌లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాయి చరణ్, ఉప సర్పంచ్ గ్యామా శోభన్ మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అభ్యసించేందుకు ఈ ప్రొజెక్టర్‌లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రొజెక్టర్‌ల ద్వారా పాఠ్యాంశాలను దృశ్యరూపంలో బోధించడం వల్ల విద్యార్థులకు సులభంగా అర్థమవడంతో పాటు నేర్చుకునే సామర్థ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామలక్షణ పల్లె లో గ్రామసభ



**ముస్తాబాద్ జూన్ 4 (జనంసాక్షి)** ముస్తాబాద్ మండలం రామలక్ష్మణ పల్లెలో గ్రామంలో గ్రామ సర్పంచి కోటగిరి ఎల్లవ్వ ఎల్లయ్య ఆధ్వర్యంలో 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభ నిర్వహించడం జరిగింది. గ్రామంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులపై ఆరా తీశారు. ప్రజలకు కావలసినటువంటి సమస్యలను చర్చించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని మండల స్థాయి అధికారులు అన్నారు. ఈ కార్యక్రమానికి అతిథులు ముస్తాబాద్ ఎంపీడీవో , ఎమ్మార్వో , ఎస్సై జ్యోతి అగ్రికల్చర్ ఏఈ అనూష, హెల్త్ డిపార్ట్మెంట్ అపీజ మండల అధికారుల సమక్షంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ పాలకవర్గం కార్యదర్శి మల్లికార్జున్ గ్రామస్తులు పాల్గొన్నారు

## జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సిరికొండ, జూన్ 2 (జనంసాక్షి):

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిరికొండ మండలంలోని పెద్ద వాల్గొట్, కొండూరు చిన్న వాల్గొట్, కొండాపూర్ గడ్కోల్ ఆయా గ్రామలలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. పెద్ద వాల్గొట్ గ్రామ సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్ జెండా ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం కోసం అనేక మంది చేసిన త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, గ్రామాల పురోగతి కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాము, వీడీసీ చైర్మన్ సాగర్ రెడ్డి, వార్డ్ సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, కారోబార్, గ్రామ పెద్దలు, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.

# సీసీ కెమెరాల ఏర్పాటు వలన నేరాల నియంత్రణ కట్టడి చేయవచ్చు

- ○భావి తరాలకు నష్టం వాటిల్లకుండా బాధ్యతగా వ్యవహరించాలి
- ○సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా అందరూ అప్రమత్తంగా ఉండవలెను
- ○మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి
- ○గ్రామ సభలో పాల్గొన్న పోలీస్ కమిషనర్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 04 జనంసాక్షి :**మన భావి తరాలకు నష్టం జరుగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ హితవు పలికారు. సమాజం కోసం మనం ఏం చేస్తున్నాం అన్నది ప్రతి ఒక్కరు గుర్తెరిగి బాధ్యతతో మెలగాలని సూచించారు. ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో గురువారం గ్రామ , వార్డు సభలకు శ్రీకారం చుట్టారు. మోపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని న్యాల్ కల్ లో గ్రామ సచివాలయం ప్రాంగణంలో జరిగిన గ్రామ సభకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తు చేశారు. శాంతియుత వాతావరణం నెలకొని ఉన్న ప్రాంతాలు సత్వర అభివృద్ధి సాధిస్తాయని అన్నారు. నేరాల నియంత్రణకు ఉపకరిస్తూ , నేరాలు జరిగిన సందర్భాలలో నిందితుల ఆచూకి తెలుసుకునేందుకు ఉపకరించే సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని , సైబర్ నేరగాళ్ల నుండి ఎలాంటి ఫోన్ కాల్స్ వచ్చిన వారికి సంబంధించిన సమాచారం ఇవ్వకుండా సంబంధిత విలేజ్ పోలీస్ ఆఫీసర్ సంబంధించిన అధికారికి సంప్రదించగలరు. లేదా వారికి విలేజ్ పోలీసు ఆఫీసర్ నంబర్ అయిన ఇవ్వగలరు. మత్తు పదార్థాలు , దురలవాట్లకు యువత దూరంగా ఉండాలని హితవు పలికారు. రోడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసుకుని రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం కృషి చేయాలన్నారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని , ప్రజలకు భద్రతా కల్పించడానికి పోలీసు శాఖ ఎల్లవేళలా సమాయత్తంగా ఉంటుందని తెలిపారు. అనంతరం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి సంబంధిత శాఖల అధికారులు గ్రామస్థులకు వివరించడంతో పాటు, ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియకు సహకరించడం, పంటల మార్పిడి, పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం పెంపొందించాల్సిన ఆవశ్యకత, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండడం, వర్షపు నీటిని ఒడిసిపట్టడం, భూగర్భజలాల పెంపుదల, తడి-పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, ఘన వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ గ్రామ సభలో కలెక్టర్ ఇలా త్రిపాఠి , జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు , నిజామాబాద్ ఏసిపి ప్రకాష్ యాదవ్ నిజామాబాద్ సౌత్ రూరల్ సీఐ సురేష్ కుమార్, ముగుపాల్ ఎస్సై జెడ్. సుస్మిత, సర్పంచ్ చంద్రకళ , వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య ప్రభుత్వ బడిలోనే అందుతుంది

## బడిబాట షార్ట్ ఫిలిమ్స్‌ని విడుదల చేసిన జిల్లా అదనపు కలెక్టర్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 04 జనంసాక్షి :** జిల్లా విద్యాశాఖ నేతృత్వంలో, సమగ్ర శిక్షా సౌజన్యంతో రూపొందించిన బడిబాట షార్ట్ ఫిలిమ్స్ ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానికసంస్థలు) వి.భుజంగరావు విడుదల చేశారు. గురువారం జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఈ లఘు చిత్రాలను అదనపు కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన విద్య ప్రభుత్వ బడిలోనే అందుతున్నదనీ, విద్యార్థులందరినీ చేర్పించాలని, తల్లిదండ్రులకు పిలుపు నిచ్చారు. అన్ని సౌకర్యాలతో ఉచితంగా అందిస్తున్న నాణ్యమైన విద్యతో ప్రభుత్వ బడులు విరాజిల్లుతున్నాయని అందుకని తల్లిదండ్రులు బాగా ఆలోచించుకొని తమ పిల్లల్ని ప్రభుత్వ బడిలోనే చేర్పించాలన్నారు. ఈ షార్ట్ ఫిలింస్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్ మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులని చైతన్యవంతుల్ని చేస్తూ , బడిలో అందుతున్న అన్ని సౌకర్యాలను వివరిస్తూ, పిల్లలందరినీ ప్రభుత్వ బడిలో చేర్పించేలా ప్రోత్సహించడానికి ఈ షార్ట్ ఫిలిమ్స్‌ని రూపొందించడం జరిగిందన్నారు. ఇందు లోని విషయాలను తల్లిదండ్రులు గ్రహించి తమ పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలన్నారు .ఈ షార్ట్ ఫిలిమ్స్ రూపకల్పన, రచన మరియు దర్శకత్వం వహించిన డా.కోకిల నాగరాజును అలాగే సహకారం అందించి, నటించిన డాక్టర్ కాసర్ల నరేష్ రావును ,చింతల శ్రీనివాస్ గుప్తను,రాజశేఖర్‌ను డి.ఇ.వో. అభినందించారు. ఈ కార్యక్రమంలో ,డిసిఇబి సెక్రటరీ సీతయ్య, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు ఎం. శ్రీధర్ రెడ్డి, పి .శ్రీనివాసరావు , బాలకృష్ణారావు, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# నేల ఆరోగ్యం కాపాడండి



**కథలాపూర్ జూన్ 4 (జనంసాక్షి)**
కథలాపూర్ మండలం లోని తక్కళ్ళపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి శ్రీమతి యోగిత అధ్యక్షతన ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఇందులో భాగంగా రసాయన ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రీయ వ్యవసాయం చేసే దిశగా రైతులను ప్రోత్సహించడం జరిగింది. నేల ఆరోగ్యం కాపాడడానికి పచ్చి రొట్ట ఎరువులు నేలలో కలియదున్నాలని దీని వల్ల ఒక యూరియా బ్యాగ్ లో ఉండే నత్రజని పోషకం భూమికి అందుతుందని కాబట్టి ఒక యూరియా బ్యాగ్ తగ్గించుకోవచ్చని తెలిపారు మరియు అలాగే ప్రభుత్వం ఇచ్చిన సూచనల మేరకు రైతులను వరి సన్న రకాలు సాగు చేసే విధంగా ప్రోత్సహిస్తూ రైతులు ప్రభుత్వం అందించే బోనస్ పొందాలని సూచించటం జరిగింది. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయం వలన మన నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు అలాగే ఎల్నినో ప్రభావం గురించి తెలియచేస్తూ తక్కువగా వర్షపాతం, అధిక ఉష్ణోగ్రతలు, కరువు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని,రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలని మరియు ఆయిల్ పామ్ తోటలు పెట్టుకుంటే రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీ లతో పాటు నాలుగు సంవత్సరాల తర్వాత నెల నెల మంచి ఆదాయం వస్తుందని , యూరియాబుకింగ్ యాప్ గురించి ఈ సందర్భంగా రైతులకు సూచనలు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూపెల్లి రాజగంగారాం,ఉప సర్పంచ్ కసాడి గంగాధర్ ,వార్డు మెంబర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లకొండ విజయ్, ఏఈఓ మౌనిక , గ్రామ రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# త్రిబుల్ ఐటీ సిట్ వచ్చిన విద్యార్థికి ఘన సన్మానం

**కథలాపూర్ జూన్ 4 (జనంసాక్షి)**
కథలాపూర్ మండలం దుంపేట గ్రామంలో జరిగిన గ్రామసభ కార్యక్రమంలో సర్పంచ్ ఆధ్వర్యంలో ఇటీవలే ఐఐఐటి సీట్ సాధించిన విద్యార్థులను మండల ఎంపీడీఓ , ఎం ఈ ఓ చేతుల మీదుగా సన్మానం చేపించటం జరిగింది.మండల అధికారులు విద్యార్థులను తీగల జోషిక మరియు పాలెపు వర్షిని అభినందిస్తూ, చక్కటి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన గౌరవ సర్పంచ్ శ్రీ మాల్యాల రమేష్ ని ప్రశంచించడం జరిగింది.



# అంగన్వాడి భవన కేంద్రాల ప్రారంభోత్సవం

## పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్అ,ధికారులు

**ఉమ్మడి మేడిపల్లి,జూన్ 4 (జనంసాక్షి):**
జగిత్యాల జిల్లాలోని మేడిపల్లి,భీమారం మండలాల్లో నూతనంగా నిర్మించబడ్డ ఐ సి డి ఎస్ ప్రాజెక్టు జగిత్యాల పరిధిలోని భీమారం సెక్టార్లో గల మేడిపల్లి మండలంలోని మాచాపూర్ , కట్లకుంటగ్రామాలలో నూతన అంగన్వాడి భవన కేంద్రాల ప్రారంభోత్సవాన్ని శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేత ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్, ప్రాజెక్టు అధికారిని జయప్రద, ప్రాజెక్టు అడిషనల్ అధికారి రాజశ్రీ, ఇన్చార్జి మమత, సూపర్వైజర్ భాగ్యలక్ష్మి , లావణ్య , రాధ, పద్మావతి, ష్టైనీ సూపర్వైజర్స్ ,స్థానిక భవన అంగన్వాడీ టీచర్లు , స్థానిక సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# టైమ్స్ పవర్ ఉమెన్ అవార్డు ప్రత్యక్షమైన డేకర్ డిజైన్ల తో గుర్తింపు



**ముస్తాబాద్ జూన్ 4 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన తన్నీరు శ్రీనివాసరావు రేఖ దంపతుల కూతురు కుమారి గాయత్రీ రావు , టైమ్స్ పవర్ ఉమెన్ 2026, అవార్డు అందుకున్నారు. హైదరాబాదులో రిచు వాల్స్ సంస్థ వ్యవస్థాపకులు రాలిగా ఆమె విశేష గుర్తింపు పొందారు. వివహ వేడుకలు, ప్రత్యేక కార్యక్రమాలకు సంప్రదాయం, సృజనాత్మక, అందుని కాతను విలవిస్తూ ప్రతిక్కమైన వేకర్ డిజైన్లు రూపొందిస్తున్నారు. ఈ క్రమంలో ది టైమ్స్ ఆఫ్ ఇండియా , ఆధ్వర్యం లో నిర్వహించిన టైమ్స్ పవర్ ఉమెన్ ఎంపికైన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# చిన్నారుల సంక్షేమమే సమాజ అభివృద్ధికి పునాది

**మేడిపల్లి,జూన్ 4 (జనంసాక్షి):**
జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి మండలం మాచాపూర్ గ్రామంలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన అంగన్వాడీ కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు.చిన్నారుల విద్య, పోషణ, ఆరోగ్య పరిరక్షణకు ఈ అంగన్వాడీ కేంద్రం ఎంతో ఉపయోగపడనుంది. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన మౌలిక వసతుల కల్పన, బాలల భవిష్యత్తు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా విప్ పేర్కొన్నారు.





## మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిగా ప్రసన్న

కామారెడ్డి ప్రతినిధి, జూన్ 4 (జనంసాక్షి)
మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి గా ఐ.ప్రసన్న గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు.

# జిల్లాలో రుణ లక్ష్యాల సాధనకు సమన్వయంతో కృషి చేయాలి

### కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి, జూన్ 04 (జనంసాక్షి)** జిల్లా సంప్రదింపుల కమిటీ జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం గురువారం ఐడీఓసీ కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వివిధ రంగాలకు సంబంధించిన రుణాల పంపిణీ, ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలు, ఆర్థిక సమగ్రత కార్యక్రమాల పురోగతిపై బ్యాంకర్లు ,సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని సూచించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక రుణ ప్రణాళిక అమలును సమీక్షించి, 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూపొందించిన వార్షిక రుణ ప్రణాళికను ఆవిష్కరించారు. వ్యవసాయం, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, విద్య, గృహ నిర్మాణం తదితర రంగాలకు రుణాల అందజేతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రధాన మంత్రి ముద్ర యోజన, ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం, విశ్వకర్మ తదితర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. స్వయం సహాయక సంఘాల బ్యాంకు అనుసంధానం, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా అందజేస్తున్న రుణాల పురోగతిని సమీక్షించారు. జిల్లాలో ఆర్థిక సేవలు ప్రతి అర్హత కుటుంబానికి చేరేలా చర్యలు చేపట్టాలని, బ్యాంకులు ప్రజలకు మరింత చేరువ కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్ర శేఖర్, రిజర్వ్ బ్యాంక్ ప్రతినిధులు, నాబార్డ్ అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, జిల్లా స్థాయి శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎరువుల సరఫరాలో రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికావద్దు

### జిల్లా సహకార సంఘం అధికారి శ్రీనివాస్ రావు



**బోధన్, జూన్ 4 ( జనంసాక్షి ) :** ప్రస్తుత వానాకాలం పంటలో రైతులకు ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా సహకార సంఘం అధికారి శ్రీనివాస్ రావు ఆదేశించారు. గురువారం బోధన్ రైతు వేదికలో డివిజన్ స్థాయి సమావేశమును ఎఫ్పీవోలుగా ఎంపిక అయిన 5 సంఘాలు చేయవలసిన కార్యక్రమాలను ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎరువుల సరఫర విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మరీ ముఖ్యంగా యూరియా కొడతాను కొరతను అధిగమించేందుకు రైతులలో చైతన్యం తీసుకొచ్చే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. నానో యూరియా నానో డీఏపీ వాడకం గురించి రైతులకు పూర్తిగా అవగాహన కల్పించి వాటిపై మల్లె విధంగా చర్యలు తీసుకో వాలన్నారు. ఎరువుల వాడకం పెరుగుతున్న తరుణంలో రైతులకు ప్రభుత్వం అందించే నానో యురియో నానో డీఏపీలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతేకాకుండా ఎల్ఈనో ప్రభావం వలన వాతావరణంలో జరిగే మార్పుల గురించి రైతులకు వివరించి దీర్ఘకాలిక వరి రకంకు వెళ్లకుండా పంట మార్పిడి చేసే విధంగా రైతులను చైతన్య పరచాలన్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షభావ పరిస్థితులు ఎదురు అవుతాయని రైతులకు వివరించి నీటి వాడకం తక్కువగా ఉండే పంటలు వేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో అసిస్టెంట్ రిజిస్ట్రార్ లు రవీందర్, రమావతి, పోషన్న, సీనియర్ ఇన్స్పెక్టర్లు అరుణ్, పుష్ప, రియాజ్,శంకర్, అలీ మరియు డివిజన్ స్థాయి సహకార సంఘ కార్యదర్శులు శ్రీనివాస్ చారీ, బాబా, హన్మంత్ రావు, సంజీవ్ , హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

## గుండంపల్లి లో ప్రత్యేక గ్రామసభ



**మల్లాపూర్ జూన్04 (జలంసాక్షి)** మండలంలోని గుండంపల్లి గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక గ్రామ సభ గురువారం నిర్వహించరు.. ఈ సందర్భంగా వర్షాకాలంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, వన సంరక్షణ, సురక్షిత త్రాగునీటి వినియోగం, వరదల వల్ల కలిగే నష్టాలను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ఘన వ్యర్థాల నిర్వహణ, మహిళల భద్రత, వర్షాకాలంలో ప్రబలే మలేరియా, డెంగ్యూ వంటి విషజ్వరాల నివారణ, విద్యుత్ మరియు పారిశుద్ధ్య సమస్యలపై తహసీల్దార్ రాంచందర్ , గ్రామ సర్పంచ్ దప్పుల పద్మ నర్సయ్య గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ దప్పుల పద్మ నర్సయ్య గ్రామ పంచాయతీ ఆవరణలో వేప మొక్కను నాటడం జరిగింది. గ్రామాభివృద్ధి, ప్రజా ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ మరియు ప్రజల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామ సభ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ గ్రామ సభలో ఉప సర్పంచ్ జగ్గుల గంగాధర్, ఏఎంసీ చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య, గ్రామ కార్యదర్శి కవిత, జీపీఓ ప్రసాద్, ఇరిగేషన్ ఏఈ, విద్యుత్ లైన్మెన్ లక్ష్మణ్, ఏఈఓ గజనందు, అంగన్‌వాడీ టీచర్ రాధ, వీవో భారతి, మహిళా సంఘాల అధ్యక్షురాళ్లు, సభ్యులు, రాజారెడ్డి, దేవయ్య, బుచ్చిరెడ్డి, గంగారం, రాజాం, గంగాధర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి కార్యాచరణ

**○గ్రామ ప్రగతికి ప్రత్యేక గ్రామ సభలు దోహదం**

**○ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక గ్రామ సభల నిర్వహణ**






**బోయినిపల్లి, జూన్ 04 (జనంసాక్షి)** గ్రామ ప్రగతి, అభివృద్ధిపై ప్రజలతో చర్చించి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించేందుకు ప్రత్యేక గ్రామసభలు దోహదపడతాయని మండల ప్రత్యేక అధికారి శరత్ బాబు అన్నారు. ప్రజాపాలన?ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం దుంద్రపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శరత్ బాబు మాట్లాడుతూ వర్షాకాల సన్నద్ధత, పంట మార్పిడి, బడి బాట, ఘన వ్యర్థాల నిర్వహణ, పారిశుద్ధ్యం, జల సంరక్షణ, ఓటరు జాబితా సవరణ, రోడ్డు భద్రత తదితర అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. చెత్తను తడి, పొడి, సానిటరీ, ప్రత్యేక చెత్తగా వేరు చేసి గ్రామ పంచాయతీ వాహనానికి అందించాలని సూచించారు. వర్షాకాలానికి ముందే డ్రైనేజీలను శుభ్రం చేయాలని, తాగునీటి ట్యాంకులను క్రమం తప్పకుండా బ్లీచింగ్‌తో శుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ వినియోగం తప్పనిసరి చేయాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ప్రజలకు సూచించారు. అనంతరం ఎంపీడీవో జయశీల మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి విధానాన్ని పాటించడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ అధికారులు సూచించారు. ఒకే పంటను వరుసగా సాగు చేయకుండా, ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం వల్ల తెగుళ్లు, పురుగుల ఉధృతి తగ్గి ఉత్పత్తి వ్యయాలు కూడా తగ్గుతాయని తెలిపారు. పంట మార్పిడి వల్ల భూసారం పెరిగి రైతులకు ఆర్థిక లాభాలు చేకూరుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులకు పంటల ఎంపిక, ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. రైతులు వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలని అధికారులు కోరారు. అనంతరం సర్పంచ్ జంగం అంజయ్య మాట్లాడుతూ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను తిరిగి ప్రారంభించాలని కోరుతూ స్థానిక సర్పంచ్ సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. పాఠశాల మూతపడటంతో విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, దీంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పాఠశాల పునఃప్రారంభానికి చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ పరిధిలోని వ్యవసాయ క్షేత్రాల వద్ద లూజ్‌గా ఉన్న విద్యుత్ లైన్ల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచ్ తెలిపారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని కోరారు. రైతుల భద్రతను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో నిర్మించిన స్మశానవాటిక, కంపోస్ట్ షెడ్డుకు సరైన దారి లేకపోవడంతో అవి ఇప్పటివరకు వినియోగంలోకి రాలేదని గ్రామస్థులు తెలిపారు. దారి వ్యవసాయ భూముల గుండా ఉండటంతో రైతులు అనుమతించకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని శాశ్వత దారి ఏర్పాటు చేసి స్మశానవాటిక, కంపోస్ట్ షెడ్డును వినియోగానికి అందుబాటులోకి తేవాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి ప్రణీత, ఎస్ ఐ రమాకాంత్, మిషన్ భగీరథ ఏ ఇ అభిషేక్ రావు, ఎంపీ ఓ శ్రీధర్, ఆర్ ఐ మనోజ్, అధికారులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ప్రజలు, పాల్గొన్నారు.

## ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లు, ఆయాల పోస్టులకు జూన్ 9లోగా దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా విద్యాశాఖాధికారి జి. శారదా



**పెద్దపల్లి,జూన్ 04(జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలు, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు మరియు రాష్ట్ర ప్రాజెక్టు సంచాలకులు, సమగ్ర శిక్ష, తెలంగాణ, హైదరాబాద్ వారి ఉత్తర్వుల మేరకు పెద్దపల్లి జిల్లాలో 2026-27 విద్యా సంవత్సరానికి నూతనంగా 48 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులు ప్రారంభించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి జి. శారదా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ 48 ప్రభుత్వ ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో తాత్కాలిక ప్రాతిపదికన 10 నెలల గౌరవ వేతనంతో ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లు (ప్రీ-ప్రైమరీ, ఇన్స్ట్రక్టర్ ఆయాల (ఆయాలు) నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ (10ం2) లేదా దానికి సమానమైన అర్హత కలిగి ఉండాలని, ప్రారంభ బాల్య విద్య లేదా ప్రాథమిక బోధనలో అర్హతలు కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. ఆయా పోస్టుకు కనీసం 7వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని పేర్కొన్నారు. ఎంపికలో అభ్యర్థులకు సంబంధిత ప్రీ-ప్రైమరీ పాఠశాల ఉన్న ఆవాసం, అదే గ్రామ పంచాయతీ , అదే మండలం , అదే జిల్లా క్రమంలో ప్రాధాన్యత కల్పించబడుతుందని తెలిపారు.నోటిఫికేషన్ తేదీ నాటికి అభ్యర్థుల వయస్సు 18 నుండి 44 సంవత్సరాల మధ్య ఉండాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 5 సంవత్సరాలు, మాజీ సైనికులకు 3 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాల వయో సడలింపు వర్తిస్తుందని వివరించారు. అర్హతలు కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులతో పాటు విద్యార్హత, వయస్సు, నివాస ధృవీకరణ తదితర సంబంధిత సర్టిఫికెట్ల ప్రతులను జతచేసి, సంబంధిత ప్రీ-ప్రైమరీ పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు 2026 జూన్ 9వ తేదీ సాయంత్రం వరకు సమర్పించాలని జిల్లా విద్యాశాఖాధికారి జి. శారదా కోరారు.ప్రీ-ప్రైమరీ విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యార్థుల నమోదు 10 శాతం పెంచేందుకు కృషి చేయాలి

### కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి, జూన్ 04 (జనంసాక్షి)**

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, మోడల్ స్కూళ్లు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల నమోదును గత ఏడాదితో పోలిస్తే కనీసం 10 శాతం పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ నుంచి కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు, మండల విద్యాధికారులు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రవేశాల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట” కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డులో విద్యార్థుల నమోదు కోసం ప్రత్యేక ప్రచారం నిర్వహించాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో అందుబాటులో ఉన్న నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజన పథకం వంటి సౌకర్యాలను ప్రజలకు వివరించాలని తెలిపారు.పాఠశాల వయస్సు పిల్లలను గుర్తించి వారిని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేర్పించేందుకు ప్రత్యేక బృందాలతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. డ్రాప్‌అవుట్ విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రవేశాల ప్రక్రియపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, రోజువారీ పురోగతిని సమీక్షిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు.టెలి కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ గిరి, సంబంధిత విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు, మండల విద్యాధికారులు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమం ద్వారా ప్రతి పాఠశాలలో 10 శాతం విద్యార్థుల నమోదు పెంచాలి

- ○ విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి యోగితా రాణి
- ○ ఎఫ్ఎల్ఎన్, అకడమిక్ పనితీరులో పెద్దపల్లి జిల్లాకు అభినందనలు
- ○ ఇంటర్మీడియట్, డిగ్రీ స్థాయిల్లోనూ ప్రవేశాల పెంపుపై ప్రత్యేక దృష్టి



**పెద్దపల్లి, జూన్ 04(జనంసాక్షి) :** బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి ప్రతి పాఠశాలలో కనీసం 10 శాతం మేర విద్యార్థుల నమోదును పెంచాలని విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి యోగితా రాణి సూచించారు.బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల విద్యాశాఖ పనితీరును సమీక్షించారు. ఎఫ్ఎల్ఎన్ ( ఫౌండేషనల్ లిట్రసీ అండ్ న్యూమరసి), అకడమిక్ పనితీరు అంశాల్లో పెద్దపల్లి జిల్లా సాధిస్తున్న పురోగతి, జిల్లాలో ఉపాధ్యాయుల పనితీరుపై నిరంతర సమీక్షలు నిర్వహించడం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల ద్వారా పాఠశాలల అకడమిక్ పురోగతిని పర్యవేక్షించడం, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. లిఈ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను ప్రత్యేకంగా అభినందించారులి.బడిబాట కార్యక్రమాన్ని గ్రామాలు, వార్డుల స్థాయిలో విస్తృతంగా నిర్వహించి ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థుల నమోదును పెంచాలని యోగితా రాణి సూచించారు. పాఠశాల విద్యతో పాటు ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలల్లో కూడా ప్రవేశాల పెంపుపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు.ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పలు కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు అల్పాహార పథకం, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం వంటి కార్యక్రమాలు ఈ విద్యా సంవత్సరంలో అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సదుపాయాలపై తల్లిదండ్రులు, విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించాలని



సూచించారు.డిగ్రీ కళాశాలల్లో నైపుణ్యాధారిత విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థుల్లో ఉద్యోగ అవకాశాలను పెంపొందించే విధంగా కోర్సులు అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన కుమారి, డీఈవో శారద ,తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 9న జాబ్ మేళా నిర్వహణ

**- జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్**



**పెద్దపల్లి,జూన్ 04(జనంసాక్షి) :** జిల్లాలోని నిరుద్యోగ యువతకు స్పందన స్ఫూర్తి ఫైనాన్షియల్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు జూన్ 9 మంగళవారం రోజున జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.స్పందన స్ఫూర్తి ఫైనాన్షియల్ లిమిటెడ్ సంస్థలో 30 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, లోన్ ఆఫీసర్, కస్టమర్ రిలేషన్ అసోసియేట్, పోస్టులు పెద్దపల్లి, కరీంనగర్, మంచిర్యాల్, హుజరాబాద్, జనగాం, నల్గొండ, మిర్యాలగూడ, సూర్యాపేట, నర్సంపేట్ ,పరకాల, మహబూబాబాద్, నిజామాబాద్, ఆదిలాబాద్, బోధన్, ఇచ్చోడా ఆర్మూర్, నిర్మల్, ప్రాంతాలలో ఖాళీలు ఉన్నాయని తెలిపారు.విద్యార్హతలు ఇంటర్ ఆపై పూర్తి చేసినవారు ఫ్రెష్, పని అనుభవం కలిగిన అభ్యర్థులు అర్హులని,19 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల వయస్సు ఉండాలని, ఆసక్తి గల అభ్యర్థులు జూన్ 09 మంగళవారం రోజున ఉదయం 11 గంటలకు రెజ్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో పెద్దపల్లిలోని సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం, మొదటి అంతస్తు, రూమ్ నెంబర్. 233, హాజరై తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 నెంబర్లను సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పెద్దపల్లి బస్టాండులో ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పై అరివ్-ఆలైవ్ కార్యక్రమం

**- ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి**

**- ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్**




**పెద్దపల్లి,జూన్ 04 (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోనీ బస్టాండు లో గురువారం పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆటో,కారు, వ్యాన్ డ్రైవర్లకు వ్యాన్ డ్రైవర్లకు,సిఐ శ్రీనివాస్ ట్రాఫిక్ నియమ నిబంధనలపై, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ ,వాహన ధ్రువ పత్రాలు కలిగి ఉండాలని రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలతో వాహనాలు నడపాలని సూచించారు. సరియైన పత్రాలు లేని వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని తెలిపారు. ముఖ్యంగా ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్, పాటించాలని, నడి రోడ్డుపై వాహనాలు ఆపి ప్యాసింజర్ లను ఎక్కించరాదని, పట్టణంలో ట్రాఫిక్ రూల్స్ పాటించని ఆటోలపై జరిమానా విధిస్తామని హెచ్చరించారు. బస్టాండులో పార్కింగ్ ప్రదేశంలోనే ఆటోలు నిరుపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రవీందర్, ఏ ఎస్ ఐ రవి, వేణుగోపాల్, కానిస్టేబుల్స్ బి శ్రీనివాస్, మల్లేష్, వేణు, విజయ్, తదితరులు ఉన్నారు.

## వరి పంటకు బదులుగా పప్పు ధాన్యాల పంటలు సాగు చేయాలి

**- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, బత్తిన శ్రీనివాస్**

**- జిల్లాలో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు**

**- ఎరువులు, విత్తనాలు సరిపడా అందుబాటులో ఉన్నాయి**

**పెద్దపల్లి,జూన్ 04(జనంసాక్షి) :** జిల్లాలోని రైతులు వరి, మొక్కజొన్న పంటలకు బదులుగా పప్పు ధాన్యాల పంటలు సాగు చేయాలని చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బత్తిన శ్రీనివాస్ అన్నారు.బుధవారం పెద్దపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో విత్తన, ఎరువులు, పురుగు మందుల డీలర్లతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ,,, ఎల్నినో ప్రభావం దృష్ట్యా రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాలని డీలర్లకు సూచించారు. జిల్లాలో అవసరమైన విత్తనాలు, ఎరువులు, పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.ఎరువుల డీలర్లు విధిగా ఈపాస్ (ఇ పాస్) యంత్రాల ద్వారానే విక్రయాలు నిర్వహించాలని, తద్వారా యూరియా వంటి ఎరువులు రైతులకు అందుబాటులో ఉంటాయని, గతంలో నకిలీ పత్తి విత్తనాలు విక్రయించిన వారిపై నమోదైన కేసులను గుర్తు చేస్తూ, అటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో నకిలీ విత్తనాల నియంత్రణకు జిల్లా కలెక్టర్ అనుమతితో ప్రత్యేక ‘టాస్క్ ఫోర్స్ కమిటీ’ని ఏర్పాటు చేశామని, ఈ కమిటీలో వ్యవసాయ శాఖ ఏడిఏ ఎం. శ్రీనాథ్, విత్తన ధృవీకరణ సంస్థ ఏడిఏ ప్రశాంతి, పోలీస్ శాఖ నుండి సుల్తానాబాద్ ఏఎస్ఐ వి. లచ్చిరెడ్డి, రవాణా శాఖ ఏఎమ్‌వీ ఇన్‌స్పెక్టర్ పానుగంటి వంశీకృష్ణ, విత్తన సంస్థ మేనేజర్ భిక్షం సభ్యులుగా ఉంటారని వెల్లడించారు. ఈ బృందం 24 గంటలు పర్యవేక్షిస్తుందని, రాత్రి వేళల్లో కూడా తనిఖీలు నిర్వహిస్తామని, ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని, గతంలో నకిలీ పత్తి విత్తనాలు విక్రయించిన వారిపై నమోదైన కేసులను గుర్తు చేస్తూ, అటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల ,వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కాంతారావు, శ్రీనాథ్, అంజని, వ్యవసాయ అధికారులు, పోలీస్ శాఖ సీఐలు, స్టేషన్ హౌస్ అధికారులు, విత్తన ధృవీకరణ సంస్థ ఏడిఏ ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అధికారుల అవగాహన

**శంకరపట్నం జూన్ 4 (జనంసాక్షి)**
శంకరపట్నం మండల పరిధిలోని తాడికల్, చింత గుట్ట, అంబాలాపూర్, కరీంపేట, నల్లవెంకయ్యపల్లి గ్రామాలలో గురువారం పంటల మార్పిడి, యూరియా లభ్యత, వర్షాకాల ముందస్తు జాగ్రత్తలు, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి, ఓటరు సవరణ కార్యక్రమం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ మండల అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు రైతులు సంప్రదాయ పంటలతో పాటు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా అధిక లాభాలు అందించే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. గ్రామాల వారీగా యూరియా మరియు ఇతర ఎరువుల నిల్వలు, వాటి పంపిణీ ప్రణాళికను సమీక్షించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. గ్రామాల్లో మురుగునీటి కాలువల పూడికతీత, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా రక్షిత మంచినీటి సరఫరాను పటిష్టం చేయడం, అవసరమైన చోట అదనపు బోరు బావులు, పైప్‌లైన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సిర్) కార్యక్రమం కింద గ్రామాల్లో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ కొనసాగుతోందని తహసీల్దార్ తెలిపారు. ఓటర్లకు సంబంధించి ఏవైనా సమస్యలు లేదా అభ్యంతరాలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద నిర్మితమవుతున్న ఇండ్ల పురోగతిని సమీక్షించి, పనులు త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్.ఎఫ్.బి.ఎస్) నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామ పంచాయతీ స్థాయిలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి, వాటి సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి, ఎంపీడీఓ అనిత, తహసీల్దార్ కే.సురేఖ, ఎంపీఓ ప్రభాకర్, ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.






## యాక్టింగ్ అండ్ డ్యాన్స్ శిక్షణ సమ్మర్ క్యాంప్ ముగింపు..

**గన్నేరువరం, జూన్ 04 (జనంసాక్షి):**
గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి ఎక్స్ రోడ్డులో ఓ ప్రైవేట్ పాఠశాలలో మాస్క్ యాక్టింగ్ ఇన్స్టిట్యూట్ డిస్కో, డ్యాన్స్ అకాడమీ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో నెలరోజుల పాటు నిర్వహించిన చిల్డ్రన్స్ యాక్టింగ్ అండ్ డ్యాన్స్ శిక్షణ ముగింపు కార్యక్రమానికి సర్పంచ్ చింతల ఉమారాణి, గునుకుల కొండాపూర్ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ హాజరై విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థులు కళా రంగంలో ప్రోత్సహించాలన్నారు. శిక్షణ ఇచ్చిన యాక్టింగ్ కోచ్ అనసూరి భూనాథ చారి ని, డాన్స్ మాస్టర్ తూమోజు శ్రీనివాస్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, వార్డు మెంబర్స్ పాల్గొన్నారు.

## అయ్యోరూపల్లిలో వార్డు సభ

**వేములవాడ, జూన్ 4(జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో నీ 3 వ వార్డు అయ్యోరుపల్లి లో వార్డు సభ నిర్వహించారు.వార్డు ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని కోరుతూ ఇండ్ల నుంచి వచ్చే చెత్తను ఇష్టానుసారంగా రోడ్లపై, ఖాళీ స్థలాలలో, మురికి కాలువలలో వేయవద్దని వార్డ్ ఆఫీసర్ బింగి రాజు తెలిపారు. ఇళ్లలోనే తడి చెత్తను, పొడి చెత్తను వేర్వేరుగా వర్గీకరించి, ప్రతిరోజూ ఉదయం వచ్చే మున్సిపల్ స్వచ్ఛ ఆటోలకే అందించాలని విజ్ఞప్తి చేశారు. వార్డులను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ యంత్రాంగం ఆధ్వర్యంలో త్వరలోనే ప్రత్యేక సానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తారని, డ్రైనేజీల క్లీనింగ్, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఫాగింగ్ వంటి చర్యలను మరింత ఉధృతం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం 18 సంవత్సరాల నుండి మహిళలకు ఇందిరమ్మ చీరలతోపాటు ఇంటింటికి రెండు చెత్తబుట్టలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు మంజుల, రాజేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వడిజె మల్లయ్య, రాజేష్, ఉల్లెందుల మల్లయ్య, మాజీ సర్పంచ్ ఉల్లెందుల అంజయ్య, అంగన్వాడీ టీచర్ బుజ్జమ్మ, కే, బాబు, ఆశ వర్కర్లు ఉల్లెందుల రేణుక, అంజమ్మ, నగేష్ గ్రామస్తులు పాల్గొన్నారు

## భిక్కనూరు డిప్యూటీ తాసిల్దార్ గా పీ.వీ శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు

**భిక్కనూరు జూన్ 04 (జనం సాక్షి మండల ప్రతినిధి)**



భిక్కనూరు మండల రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ గా పీ.వీ శ్రీనివాస్ గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు, ఇక్కడ డిప్యూటీ తాసిల్దార్ గా విధులు నిర్వహించిన, సంతోష్ హైదరాబాద్ కు బదిలీ అవడంతో చాలా రోజుల నుండి డిప్యూటీ తాసిల్దార్ కాలి ఉండడంతో,ఎల్లారెడ్డి తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పీ.వీ శ్రీనివాస్ బదిలీపై భిక్కనూరుకు వచ్చారు, బాధ్యతలు చేపట్టిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ పరంగా ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన తక్షణమే పరిష్కరించడానికి తనవంతుగా కృషి చేస్తానని సూచించారు.

## గన్నేరువరం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన నూతన సిఐ బొల్లం రమేష్

**గన్నేరువరం, జూన్ 04 (జనంసాక్షి):**
నూతనంగా బాధ్యతలు చేపట్టిన తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్ గురువారం గన్నేరువరం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో రికార్డులను పరిశీలించారు.గన్నేరువరం మండలం పరిస్థితులను గురించి గన్నేరువరం ఎస్సై జి. నరేందర్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. మండలంలో శాంతి భద్రతల విషయంలో మండల ప్రజలు అందరూ సహకరించారన్నారు. నూతనంగా మొదటిసారి పోలీస్ స్టేషన్ కు వచ్చిన సిఐ బొల్లం రమేష్ ని ఎస్సై జి. నరేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.

## సదాశివనగర్ మండలంలో వ్యవసాయ విస్తరణ అధికారుల బదిలీలు

**సదాశివనగర్ జూన్ 4 (జనంసాక్షి)**
సదాశివనగర్ మండలం లోని మూడు క్లస్టర్లలో వ్యవసాయ విస్తరణ అధికారులు బదిలీ అయ్యారని మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి తెలిపారు. ధర్మరావుపేట వ్యవసాయ విస్తరణ అధికారి బి. శ్రీనివాస్ నాయక్ మెదక్ జిల్లాకి బదిలీ కాగా ఆ స్థానంలో లిఖిత్ రెడ్డి జాయిన్ అయ్యారు.లింగంపల్లి క్లస్టర్ ఏ.గాయత్రి మాచారెడ్డికి బదిలీ కాగా ఆ స్థానంలో సులోచన జాయిన్ ఐయ్యారు.పద్మాజీవాడి క్లస్టర్ సిహెచ్. శ్రీలక్ష్మి బదిలీ కాగా ఆ స్థానంలో సురేందర్ జాయిన్ ఐయ్యారు. ఇంతకు ముందు ఉన్న ఫోన్ నెంబర్స్ యధావిధిగా ఉంటాయి.

# విశాల సహకార పరపతి సంఘం ద్వారా 1,42,757.60క్వింటాళ్ల వరి కొనుగోలు

### వెన్నెంపల్లి విశాల సహకార పరపతి సంఘం చైర్మన్ కొత్త తిరుపతి రెడ్డి

**సైదాపూర్ జూన్ 4 (జనంసాక్షి)**
వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన 38రోజులలో 2474రైతుల వద్ద నుండి 1,42,757.60క్వింటాల వడ్లు కొనుగోలు చేసి 34కోట్లు రూపాయలను రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని వెన్నెంపల్లి విశాల సహకార పరపతి సంఘం చైర్మన్ కొత్త తిరుపతి రెడ్డి తెలిపారు.గురువారం వారు మాట్లాడుతూ తమ పరిధిలో 13వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద నుండి 2474రైతులు పండించిన వరి ధాన్యాన్ని 1,42,757.60(ఒక లక్ష 42 వేల 757 .60) క్వింటాళ్ల వీటి విలువ రూ 33,82,34,842(33 కోట్ల 82లక్షల 34వేల 842రూపాయలు) కొనుగోళ్లు చేసినట్టు పేర్కొన్నారు.రైతులకు కూడా డబ్బులు వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఇందులో 54మంది రైతుల వద్ద నుండి సన్న వడ్లను రూ 2,389మద్దతు ధరతో 2,104.40 (రెండు వెయ్యి ల ఒకవంద నాలుగు క్వింటాల్లు వడ్లను కొనుగోలు చేసామని,వీటి విలువ రూ50,27,411(50 లక్షల 27 వేల 411)రూపాయలు,దొడ్డు వడ్లు రూ 2369మద్దతు ధరతో 2420రైతుల వద్ద నుండి1,40,653.20 (ఒక లక్ష 40 వేల 653)క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్టు పేర్కొన్నారు.వీటి విలువ రూ33,32,07,430.80(33 కోట్ల32 లక్షల ఏడు వెయ్యిల 430 రూపాయలు అన్నారు.రాష్ట్ర రవాణా బీసీ శాఖ మాత్యులు ప్రత్యేకమైన చొరవ తీసుకొని ఆన్లైన్ సిస్టం ద్వారా వడ్లు కొనుగోలులలో ఉన్న సమస్యలను రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి పాత పద్ధతులను ద్వారా కొనుగోలు చేయాలని కోరగా కమిషనర్ రాష్ట్రవ్యాప్తంగా పాత పద్ధతి ద్వారానే కొనుగోలు చేయుటకు ఉత్తర్వులు ఇచ్చినారు.ఆన్లైన్ సిస్టం ద్వారా దాదాపు 15రోజులు సెంటర్లో వడ్ల వడ్లు కొనుగోలు చేయ లేకుండా ఉన్న పరిస్థితి ఉందని చెప్పారు. జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా రాత్రి సమయంలో కూడా సంఘ పరిధిలోని వడ్ల కొనుగోలు సెంటర్లను పరిశీలన చేసి రైతులతో నేరుగా మాట్లాడి ప్రతి మిల్లు వద్ద జిల్లా పౌరసరఫరాల అధికారుల ఉంచి త్వరగా వడ్లు దిగుమతి అయ్యే విధంగా సహకరించినారని కృత జ్ఞతలు తెలిపారు.జిల్లా పౌర సరఫరాల అధికారి సురేష్,రజనీకాంత్ జిల్లా మేనేజర్ పౌరసరఫరాల శాఖ కరీంనగర్ వాళ్లు రైతులకు సరిపడే గన్ని బ్యాగ్స్,లారీల సౌకర్యం కల్పించినారని అన్నారు. హుజురాబాద్ ఆర్డిఓ రమేష్,తహసీల్దార్ శ్రీనివాస్ గౌడ్,మండల అభివృద్ధి అధికారి వే. సైదాపూర్ యాదగిరి అధికార్లు సమస్య వచ్చిన వెంటనే సమయస్ఫూర్తిగా వ్యవహరించి సహకరించారని ధన్యవాదాలు తెలిపారు.రైస్ మిల్లు యజమానులు సహకరించి త్వరగా దిగుమతి చేసుకున్నారని, కొందరు రైతులు ట్రాక్టర్ల ద్వారా తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించారని, ప్రత్యేకించి దుద్దెనపల్లి సెంటర్ నుండి అధిక మొత్తంలో ట్రాక్టర్ల ద్వారానే రవాణా చేయడం జరిగినదన్నారు. అన్ని సెంటర్లల లో గ్రామ,బీహార్ హమాలి సోదరులు వారు సహకరించారన్నారు. వడ్ల కొనుగోలు సెంటర్లు ప్రారంభించిన రోజు నుండి 38రోజులలో అన్ని సెంటర్లు వడ్లు కొనుగోలు చేసి సెంటర్లను కూడా మూసి వేయడం జరిగిందని చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి తెలిపారు.కరీంనగర్ జిల్లాలో ఇంత త్వరగా ఇంత పెద్ద మొత్తంలో వడ్లు కొనుగోలు చేసిన మన సహకార సంఘానికి చేదోడువాదోడుగా సహాయ సహకారాలు అందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు,జిల్లా కలెక్టర్ కు,జిల్లా జిల్లా పౌరసరఫరాల అధికారులకు,జిల్లా సహకార శాఖ అధికారులకు, రైస్ మిల్ యజమానులకు ట్రాక్టర్,లారీ యజమానులకు, హమాలి సోదరులకు, సెంటర్ల ఇంచార్జ్ లకు,సంఘ సిబ్బందికి చైర్మన్ తిరుపతిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి

**రామగిరి జనం సాక్షి 01:**
సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ-3, ఏపీఏ అధికార ప్రతినిధి బి. సుదర్శనం కోరారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.సింగరేణి ముఖ్య వైద్యాధికారి సూచనల మేరకు జూన్ 7వ తేదీ ఆదివారం రామగుండం-1 ఏరియా ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపు నిర్వహించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని అస్టర్ ప్రైమ్ హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ సూపర్ స్పెషలిస్ట్ వైద్యులు ఈ శిబిరంలో సేవలు అందించనున్నారు. కార్డియాలజీ (గుండె సంబంధిత వ్యాధులు), న్యూరాలజీ (నరాల వ్యాధులు), యూరాలజీ (మూత్ర పిండాల శస్త్రచికిత్స), నెఫ్రాలజీ (కిడ్నీ సంబంధిత వ్యాధులు), గ్యాస్ట్రోఎంటరాలజీ (జీర్ణకోశ వ్యాధులు) విభాగాలకు చెందిన నిపుణ వైద్యులు రోగులను పరీక్షించి సలహాలు అందించనున్నారు.శిబిరంలో పాల్గొనదలచిన వారు శనివారం సాయంత్రం లోగా తమ ఆసుపత్రి పుస్తకంతో రామగుండం ఏరియా ఆసుపత్రిలో ముందస్తుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ముందస్తు నమోదు చేసుకున్న వారికి మాత్రమే శిబిరంలో ప్రవేశం కల్పించబడుతుందని తెలిపారు.రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ప్రాంతాల్లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, అలాగేసిపిఆర్ఎంఎస్-ఇ, సిపిఆర్ఎంఎస్-ఎన్ఇ కార్డులు కలిగిన పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, వారి జీవిత భాగస్వాములు, వివిధ గనులు, విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బంది ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని బి. సుదర్శనం విజ్ఞప్తి చేశారు.

# అటవీ సంపద, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- పెద్దపల్లి అటవీ రేంజ్ అధికారి టి. సతీష్ కుమార్**

**- మంథని రేంజ్ పరిధిలోని ఆర్జీ-3 ఎస్‌సీసీఎల్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం**



పెద్దపల్లి,జూన్ 04(జనంసాక్షి) : ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న పర్యావరణ వారోత్సవాల సందర్భంగా ఇంచార్జ్ జిల్లా అటవీ అధికారి నవీన్ రెడ్డి ఐఎఫ్ఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి అటవీ రేంజ్ అధికారి టి. సతీష్ కుమార్ తెలిపారు.గర్ల్ ఎంపవర్‌మెంట్ మిషన్-2026 కార్యక్రమంలో భాగంగా ఎన్‌టీపీసీ పీటీఎస్‌లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, అటవీ సంపద సంరక్షణ, జీవవైవిధ్య పరిరక్షణ అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 140 మంది విద్యార్థులు, 6 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యత, మొక్కల పెంపకం, అటవీ వనరుల సంరక్షణ, వాతావరణ మార్పుల ప్రభావం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆటవి, డిప్యూటీ రేంజ్ అధికారి జి. కొమురయ్య, ఎస్.డి. రహీమతుల్లా, డి. శ్రావంతి ఎఫ్‌బీఓ, పెద్దంపేట ఎఫ్‌బీఓ ప్రదీప్, ఎన్‌టీపీసీ పర్యావరణ విభాగం డీజీఎం కె.వి. రావు పాల్గొన్నారు.అదేవిధంగా ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంథని రేంజ్ పరిధిలోని ఆర్జీ-3 ఎస్‌సీసీఎల్‌లో జనరల్ మేనేజర్, ఎస్‌సీసీఎల్ సిబ్బందితో కలిసి పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.పారిశ్రామిక ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణ చర్యలు, కాలుష్య నియంత్రణ, హరితహారం, మొక్కల పెంపకం, సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరించారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు పర్యావరణ వారోత్సవాల సందర్భంగా జిల్లావ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అటవీ రేంజ్ అధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో మంథని ఇన్‌చార్జి అటవీ రేంజ్ అధికారి ఎం.వి. నాయక్, డిప్యూటీ రేంజ్ అధికారి పి. దేవదాస్, ఫారెస్ట్ సెక్షన్ అధికారి హెచ్. మంగీలాల్, ఫారెస్ట్ బీట్ అధికారి ఆర్. వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లు, ఆయాల పోస్టులకు జూన్ 9లోగా దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా విద్యాశాఖాధికారి జి. శారదా**



**పెద్దపల్లి,జూన్ 04(జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలు, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు మరియు రాష్ట్ర ప్రాజెక్టు సంచాలకులు, సమగ్ర శిక్ష, తెలంగాణ, హైదరాబాద్ వారి ఉత్తర్వుల మేరకు పెద్దపల్లి జిల్లాలో 2026-27 విద్యా సంవత్సరానికి నూతనంగా 48 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులు ప్రారంభించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి జి. శారదా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 48 ప్రభుత్వ ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో తాత్కాలిక ప్రాతిపదికన 10 నెలల గౌరవ వేతనంతో ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లు (ప్రీ-ప్రైమరీ, ఇన్స్ట్రక్టర్ ఆయాల (ఆయాలు) నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ (10o2) లేదా దానికి సమానమైన అర్హత కలిగి ఉండాలని, ప్రారంభ బాల్య విద్య లేదా ప్రాథమిక బోధనలో అర్హతలు కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. ఆయా పోస్టుకు కనీసం 7వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని పేర్కొన్నారు. ఎంపికలో అభ్యర్థులకు సంబంధిత ప్రీ-ప్రైమరీ పాఠశాల ఉన్న ఆవాసం, అదే గ్రామ పంచాయతీ , అదే మండలం , అదే జిల్లా క్రమంలో ప్రాధాన్యత కల్పించబడుతుందని తెలిపారు.నోటిఫికేషన్ తేదీ నాటికి అభ్యర్థుల వయస్సు 18 నుండి 44 సంవత్సరాల మధ్య ఉండాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 5 సంవత్సరాలు, మాజీ సైనికులకు 3 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాల వయో సడలింపు వర్తిస్తుందని వివరించారు. అర్హతలు కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులతో పాటు విద్యార్హత, వయస్సు, నివాస ధ్రువీకరణ తదితర సంబంధిత సర్టిఫికెట్ల ప్రతులను జతచేసి, సంబంధిత ప్రీ-ప్రైమరీ పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు 2026 జూన్ 9వ తేదీ సాయంత్రం వరకు సమర్పించాలని జిల్లా విద్యాశాఖాధికారి జి. శారదా కోరారు.ప్రీ-ప్రైమరీ విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మండలంలో ఖేతి బచావో గ్రామసభలు: మండల వ్యవసాయ అధికారిని పైడితల్లి



**సుల్తానాబాద్,జూన్ 04(జనంసాక్షి) :** భూసార పరిరక్షణే ధ్యేయంగా వ్యవసాయ శాఖ వారు నిర్వహిస్తున్న ఖేతి బచావో భూసార పరిరక్షణ కార్యక్రమం 04, న మండలంలోని ఐత్రాజపల్లి, దుబ్బపల్లి, భూపతిపూర్, సాంబయ్యపల్లి, నారాయణరావుపల్లి, నర్సయ్యపల్లి, బొంతకుంటపల్లి, గొల్లపల్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారిని పైడితల్లి తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ వార్డు సభలో భాగంగా రైతులకు అవగాహన కల్పించడం జరిగిందనీ,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, చింతకుంట విజయ రమణ రావు మున్సిపాలిటీ వార్డు సభకు విచ్చేసి రైతులకు పంట మార్పిడి పద్ధతిని అవలంబించాలని తెలిపారు.జిల్లా వ్యవసాయ అధికారి, శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల ఆధారంగా వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలైన జొన్న అపరాల పంటలు అలసంద, పెసర, మినుము, కంది వంటి పంటలు వేసుకోవాలని, నీటి వసతి ఉన్న దగ్గర వరిలో స్వల్పకాలిక రకాలైన కే ఎన్ ఎం 1638, జేజి ఎల్ 1798, ఆర్ ఎన్ ఆర్15048, ఎం టి యు 1010, కే ఎన్ ఎం 118 రకాలను వేసుకోవాలని రైతులకు సూచించారు.కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరిఖిల్ల శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్,హాజరై, భూసార పరిరక్షణ కొరకు ముఖ్యంగా మట్టి నమూనా సేకరించి వ్యవసాయ విస్తరణ అధికారికి కె వి కె,వారికి ఇచ్చినట్లయితే పరీక్ష చేయించి వాటి ఫలితాల ఆధారంగా ఎరువుల మోతాదు వాడుకోవాలని తెలిపారు.మండల వ్యవసాయాధికారి పైడితల్లి మాట్లాడుతూ, పంట పొలాల్లో వ్యర్థాలు కాలబెట్టడం వలన భూసారం దెబ్బతినడం తో పాటు వాయు కాలుష్యం కలుగుతుంది తద్వారా పంట వ్యర్థాలను భూమిలో కలియ దున్నడం వలన అవి మరల వేసే పంటకు ఎరువుగా ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఏ ఓ, కె వి కె సైంటిస్ట్, వ్యవసాయ అధికారులు, పైడితల్లి,తో పాటు ఏ ఈ ఓ లు,రాజు,ఆనందరావు,రవితేజ, ప్రశాంత్,అనూష ,రైతులు పాల్గొన్నారు.

# తైక్వాండోతో మానసికోల్లాసం..!

**కోనరావుపేట(జనంసాక్షి):**



తైక్వాండో ద్వారా విద్యార్థులకు మానసికోల్లాసం తో పాటు క్రమశిక్షణ అలవర్చుకోవచ్చని మార్గదర్శి విద్యానికేతన్ కరస్పాండెంట్ చిరంజీవి సూచించారు. గురువారం కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలోని మార్గదర్శి విద్యానికేతన్ హై స్కూల్లో సనైస్ తైక్వాండో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ కు ముఖ్య అతిథిగా ఆయన విచ్చేసి మాట్లాడారు. విద్యార్థులు వేసవి సెలవులను సక్రమంగా వినియోగించుకుని తైక్వాండో నేర్చుకోవడంతోపాటు బెల్టులు, సర్టిఫికెట్లు పొందడం అభినందనీయమన్నారు. విద్యతోపాటు విద్యార్థులకు ఆటలు కూడా అవసరమని, వారిని తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే మరింతగా రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువస్తారన్నారు. మనిషి జీవితంలో విద్యార్థి దశ అత్యంత కీలకమైందని, లక్ష్యంతో ముందుకు సాగినప్పుడే జీవితంలో ఉన్నతంగా రాణిస్తారు అన్నారు. విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించేలా రాష్ట్ర స్థాయి జాతీయస్థాయిలో పాల్గొని ఈ ప్రాంతానికి ఖ్యాతి తీసుకురావాలన్నారు. అనంతరం 14 మంది విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి సర్పంచ్ బొజ్జం మల్లేష్ యాదవ్, రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ కోశాధికారి, ఎగ్జామినర్ సంతోష్ కుమార్, రాజన్న సిరిసిల్ల జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి, కోచ్ ఎం. శ్రీనివాస్, కోశాధికారి రాచకొండ విజయ్, కోచ్ లు దేవరాజు, శంకర్, మహేష్ లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలంలో మూడు ప్రీ ప్రైమరీ పాఠశాలలు

**- మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య**



సుల్తానాబాద్,జూన్ 04(జనంసాక్షి) : తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలంలో మూడు ప్రీ ప్రైమరీ పాఠశాలలను ప్రారంభించనున్నట్లు మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య తెలిపారు. ఎంపీపీ ఎస్ సుల్తానాబాద్ ఎంపీపీ ఎస్,అశోక్ నగర్ సుల్తానాబాద్,ఎంపీ యు ఎస్ పి,నారాయణ రావు పల్లి పాఠశాలలలో ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ ,ఆయా పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య తెలిపారు. ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్స్ నకు 12వ తరగతి ఇంటర్మీడియట్ సమాన విద్యార్హతలు కలిగి ఉండాలని, ప్రారంభ బాల్య విద్య సి ఈ సి,అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలియజేశారు. ఆయా పోస్ట్ కు ఏడవ (7) వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని తెలిపారు.అభ్యర్థుల ఎంపికలో మొదట ఆ హాబిటేషన్ వారికి, అనంతరం ఆ గ్రామపంచాయతీ వారికి , అనంతరం ఆ మండలం లోని వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నోటిఫికేషన్ విడుదల తేదీ నాటికి 18 నుండి 44 సంవత్సరాల మధ్యన వయస్సు ఉండాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ ఎస్టీ బీసీ ఈ బీసీ లకు 5 సంవత్సరాలు, మాజీ సైనికులకు 3 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాల వయస్సు సడలింపు ఉంటుందని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు విద్యార్హతల సంబంధిత ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ కాపీలతో సంబంధిత స్కూల్ కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయుల వద్ద ఈనెల 09న సాయంత్రం లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.